# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com


**చురక**

గెలిచిన ప్రభుత్వాన్ని
గద్దె దించె బెదరింపులు
పార్టీ ఏది పాల్పడిన
ప్రజాస్వామ్య తలవంపులు

ప్రజాతీర్పు గౌరవిస్తె
ప్రతీ పార్టీ కెంతో మేలు
కాదంటే వారి భవిత
కాలంతో కుప్పకూలు



-వేల్పుల నారాయణ
9440433475

## గవర్నర్ పదవికి తమిళిసై సౌందరరాజన్ రాజీనామా

హైదరాబాద్ మార్చ్ 18 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: గవర్నర్ పదవికి తమిళిసై సౌందరరాజన్ రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పంపించారు. పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ పదవికి కూడా రాజీనామా చేశారు. కాగా, లోక్‌సభ ఎన్నికల్లో తమిళనాడు నుంచి పోటీ చేస్తారని తెలుస్తున్నది. చెన్నై సెంట్రల్ లేదా తూత్తుకూడి నుంచి బీజేపీ టికెట్ ఇవ్వనున్నట్లు సమాచారం. 2014 నుంచి 2019, సెప్టెంబర్ వరకు తమిళనాడు బీజేపీ అధ్యక్షురాలిగా పనిచేసిన విషయం తెలిసిందే. అయితే గతకొంత కాలంగా తమిళిసై ప్రత్యక్ష రాజకీయాల్లో వస్తున్నారని ప్రచారం జరుగుతున్నది.2019 సెప్టెంబర్ 8న తెలంగాణకు గవర్నర్‌గా తమిళిసై నియమితులయ్యారు. దీంతో ఈ పదవిని నిర్వహించిన తొలి మహిళగా నిలిచారు. ఆతర్వాత పుదుచ్చేరి ఇంచార్జ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా కూడా అదనపు బాధ్యతలు చేపట్టారు. కాగా, తమిళిసై సౌందర రాజన్ 20 ఏళ్లకు పైగా రాజకీయాల్లో చురుకుగా ఉన్నారు. బీజేపీలో ఆమె క్రియాశీలకంగా పనిచేశారు. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో దక్షిణ చెన్నై పార్లమెంట్ స్థానం నుంచి ఆమె పోటీ చేసి ఓడిపోయారు. 2011లో వెలచ్చేరి, 2016లో విరుగంపాక్కం అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోటీ చేశారు.


హైదరాబాద్ మంగళవారం 19-3-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :30 సంచిక:181 పేజీలు:6 వెల: రూ.1/-


# హస్తినలో రేవంత్.. తెలంగాణ అభ్యర్థుల ఎంపికపై కసరత్తు..



న్యూఢిల్లీ, మార్చి 18:ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి.. కాంగ్రెస్ నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలతో సమావేశమయ్యారు. 100 రోజుల పాలన, హామీల అమలుపై హైకమాండ్‌కు రేవంత్ వివరణ ఇస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే పార్టీ బలోపేతం, నేతల చేరికలపై సోనియా గాంధీతో రేవంత్ రెడ్డి చర్చిస్తున్నట్లు సమాచారం.

అదేవిధంగా లోక్‌సభ అభ్యర్థుల ఎంపిక, ఎన్నికల ప్రచారంపై అధిష్టానంతో రేవంత్ చర్చలు జరుపుతున్నారు. కాగా, రేపు లోక్‌సభ అభ్యర్థుల ఎంపికపై కాంగ్రెస్ సీఈసీ సమావేశంలో.. రేవంత్ రెడ్డి పాల్గొననున్నారు.

అలాగే మేనిఫెస్టో ముసాయిదా ఖరారుపై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం కానుంది. ఈ రెండు సమావేశాల్లో రేవంత్ రె

ఈ సమావేశంలో తెలంగాణలోని 13 స్థానాలకు అభ్యర్థులను కాంగ్రెస్ హైకమాండ్ ఎంపిక చేయనుంది. కాంగ్రెస్ తొలి జాబితాలో ఇప్పటి వరకు 4 లోక్‌సభ స్థానాలకు (మహబూబ్‌నగర్, మహబూబాబాద్, జహీరాబాద్, నల్గొండ) అభ్యర్థులను ప్రకటించింది. ఇక వరంగల్, ఖమ్మం, కరీంనగర్, ఆదిలాబాద్, సికింద్రాబాద్, హైదరాబాద్, పెద్దపల్లి, భువనగిరి, చేవెళ్ల, నాగర్ కర్నూల్, మల్కాజిగిరి, మెదక్, నిజామాబాద్ స్థానాలకు సంబంధించిన అభ్యర్థుల జాబితా పెండింగ్‌లో ఉంది.

ఈ స్థానాలకు సంబంధించి ఆశావహులు ఎవరు? అక్కడ ఎవరు గెలిచే అవకాశం ఉంది? వంటి అంశాలన్నింటిపై సోనియా, రాహుల్ గాంధీలతో రేవంత్ చర్చిస్తున్నట్లు సమాచారం. వీటితో పాటు ఎన్నికల ప్రచార అంశంపై కూడా చర్చించనున్నారు. అలాగే లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి సోనియా, రాహుల్ గాంధీలను సీఎం రేవంత్ ఆహ్వానించనున్నారు.

# బీఆర్ఎస్‌లో చేరిన ఆర్ఎస్పీ.. గులాబీ కండువా కప్పి ఆహ్వానించిన కేసీఆర్



హైదరాబాద్, మార్చి 18: విశ్రాంత ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గులాబీ గూటికి చేరారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సమక్షంలో ఆర్ఎస్పీ కారెక్కారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు కేసీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఆర్ఎస్పీతో పాటు బీఎస్పీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మద్దతుదారులు, అభిమానులు భారీ సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మెతుకు ఆనంద్, మర్రి జనార్ధన్ రెడ్డి, గువ్వల బాలరాజు, బాల్క సుమన్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# అదానీ గ్రూప్ షేర్లపై అమ్మకాల ఒత్తిడి..

హైదరాబాద్, మార్చి 18: గౌతం అదానీ సారథ్యంలోని అదానీ గ్రూప్ సంస్థల షేర్లు మరోమారు అమ్మకాల ఒత్తిడికి గురయ్యాయి. భారత్‌లో ఎనర్జీ ప్రాజెక్టుల ఏర్పాటు కోసం అనుకూలంగా వ్యవహరించాలంటూ అదానీ గ్రూప్, దాని చైర్మన్ గౌతం అదానీతో పాటు కొందరు లంచం ఇవ్వజూపారా? అన్న విషయమై అమెరికాలో దర్యాప్తు జరుగుతున్నదని బ్లూంబర్గ్ వార్తాకథనం తెలిపింది. ఈ నేపథ్యంలో సోమవారం దేశీయ స్టాక్ మార్కెట్లలో ఇంట్రాడే ట్రేడింగ్‌లో అదానీ గ్రూప్ సంస్థల అన్ని షేర్లు భారీగా నష్టపోయాయి. మధ్యాహ్నం ఒంటిగంటకు కోలుకుని స్వల్ప నష్టాలతో కొనసాగాయి.

అదానీ గ్రూప్ ఫ్లాగ్ షిప్ కంపెనీ అదానీ ఎంటర్ ప్రైజెస్ ఉదయం ఐదు శాతం నష్టపోయి, చివరకు ముగింపు సమయానికి 0.65 శాతం నష్టపోయింది. అదానీ పోర్ట్స్, అదానీ టోటల్ గ్యాస్, అదానీ ఎనర్జీ, అదానీ పవర్ తదితర సంస్థలు రెండు నుంచి 4.5 శాతం మధ్య నష్టపోయాయి. సోమవారం ఒక్కరోజే అదానీ గ్రూప్ రూ.48,298 కోట్ల మార్కెట్ క్యాపిటలైజేషన్ కోల్పోయింది. అమెరికాలోని అదానీ గ్రూప్ డాలర్ బాండ్ల విలువ కూడా తగ్గింది. అమెరికా అటార్నీ జనరల్ ఆఫీస్, జస్టిస్ డిపార్ట్ మెంట్ అనుబంధ ఫ్రాడ్ యూనిట్ ఆధ్వర్యంలో ఈ విచారణ జరుగుతున్నదని వ్యాఖ్యానించింది. అజ్యూర్ పవర్ గ్లోబల్ అనే ఎనర్జీ కంపెనీపైనా దర్యాప్తు ప్రారంభమైం దని బ్లూంబర్గ్ తెలిపింది. అమెరికాలోని స్టాక్ మార్కెట్లలో అదానీ గ్రూప్ ట్రేడ్ కావడం లేదు. కానీ అదానీ గ్రూప్ సంస్థల్లో అమెరికన్ల పెట్టుబడులు ఉన్నందున యూఎస్ దర్యాప్తు సంస్థలు దర్యాప్తు చేపట్టవచ్చు. ఇదిలా ఉంటే, అమెరికాలో దర్యాప్తు విషయమై తమకు అధికారిక సమాచారం లేదని అదానీ గ్రూప్ పేర్కొంది. గతేడాది షార్ట్ షెల్లింగ్ కంపెనీ హిండెన్ బర్గ్ చేసిన విమర్శలతో అదానీ గ్రూప్ సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ భారీగా నష్టపోయింది.

**నేటి కందం- నేటికి అందం**


నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం


భారతమును ధీరతతో
చేరని ఎత్తులకు చేర్చు స్థిర సంకల్పున్
భారత ప్రధాన మంత్రిని
భారత మానసుని వాజిపాయిని గొలుతున్

( 19-3-1998 వాజిపాయి ప్రధానమంత్రి గా
ప్రమాణస్వీకారం చేసినరోజు)



-రాధశ్రీ
సెల్:9494481210


నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం


## పట్టాలు తప్పిన సబర్మతి ఆగ్రా సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు

జైపూర్ మార్చ్ 18 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); రాజస్థాన్ లోని అజ్మీర్ స్టేషన్ సమీపంలో సోమవారం సబర్మతిఆగ్రా సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు నాలుగు బోగీలు పట్టాలు తప్పాయి. అయితే ఎవరికీ ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని అధికారులు తెలిపారు. ఆగ్రా వైపు వెళ్తున్న ఈ ఎక్స్‌ప్రెస్ రైలు అజ్మీర్ స్టేషన్ దాటుకుని మాదర్ స్టేషన్‌ను చేరబోతున్న సమయంలో సోమవారం మధ్యాహ్నం 1 గంట ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. నాలుగు బోగీలు పట్టాలు తప్పడానికి కారణాలు ఇంకా తెలియలేదని నార్త్ వెస్టర్న్ రైల్వే (ఎన్‌డబ్లుఆర్) జోన్ చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ శశికిరణ్ చెప్పారు. ఈ రైలులో ప్రయాణిస్తున్న ప్రయాణికుల బంధువుల సహాయం కోసం అజ్మీర్ స్టేషన్ వద్ద హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశారు. ఈ రూటులో ఆరు రైళ్లను రద్దు చేశారు. రెండు రైళ్లను మరో రూటుకు మళ్లించారు.

## గ్రూప్-1 మెయిన్స్ రద్దు.. హైకోర్టులో ఏపీ ప్రభుత్వం అప్పీల్

హైదరాబాద్, మార్చి 18:2018 నాటి ఏపీ గ్రూప్-1 నోటిఫికేషన్ మెయిన్స్ పరీక్షను రద్దు చేస్తూ ఇటీవల సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పునిచ్చింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం, ఏపీపీఎస్సీ హైకోర్టులో అప్పీల్ చేశాయి. దీనిపై మంగళవారం విచారణ జరుపుతామని ధర్మాసనం స్పష్టం చేసింది.

2018 నాటి గ్రూప్-1 నోటిఫికేషన్ (27/2018) ఆధారంగా ఏపీపీఎస్సీ నిర్వహించిన ప్రధాన పరీక్ష (మెయిన్స్) జవాబుపత్రాల మాన్యువల్ మూల్యాంకనంలో (చేత్తో దిద్దడం) అక్రమాలు, అవకతవకలు చోటుచేసుకున్నాయని హైకోర్టు ఇటీవల కీలక తీర్పు ఇచ్చింది. జవాబుపత్రాల మూల్యాంకనానికి రాష్ట్రప్రభుత్వం, ఏపీపీఎస్సీ అనుసరించిన విధానం చట్టవిరుద్ధమని తేల్చిచెప్పింది. రెండోసారి, మూడోసారి చేపట్టిన మూల్యాంకనాలూ చట్టవిరుద్ధమని స్పష్టంచేసింది. ఈ నేపథ్యంలో ప్రధాన పరీక్షకు అర్హులుగా పేర్కొంటూ 2022 మే 26న ఏపీపీఎస్సీ జారీచేసిన జాబితాను రద్దు చేసింది. తాజాగా ప్రధాన పరీక్ష నిర్వహించాలని రాష్ట్రప్రభుత్వాన్ని, ఏపీపీఎస్సీని ఆదేశించింది. నిబంధనలకు అనుగుణంగా జవాబుపత్రాలను మూల్యాంకనం చేయాలని పేర్కొంది.

# భారతమాతకు పూజారిని- పీఎం మోదీ

న్యూఢిల్లీ, మార్చి 18:తనకు ప్రతి మహిళా ఒక శక్తి స్వరూపంలో కన్పిస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. జగిత్యాలలో సోమవారం నాడు జరిగిన బీజేపీ విజయసంకల్ప సభలో ఆయన ప్రసంగిస్తూ, .ప్రపంచంలోనే అతి పెద్ద ఎన్నికల పండగ మొదలైందన్నారు. అతిపెద్ద ప్రజాస్వామ్య ఉత్సవానికి తొలి అడుగువడిందన్నారు.. తెలంగాణలో బీజేపీకి ప్రజలు పెద్ద ఎత్తున మద్దతిస్తారనే ఆశాభావం వ్యక్తం చేశారు.

రానున్న లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్‌ను ఓడించి తెలంగాణ వికాసం కోసం బీజేపీకి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో బీజేపీకి రోజురోజుకి ఆదరణ పెరుగుతోందన్నారు. మే13న తెలంగాణ ప్రజలు చరిత్ర సృష్టిస్తారని అంటూ వికాసం కోసం తెలంగాణ ప్రజలు బీజేపీకి ఓటు వేయాలని కోరారు.

### కాళేశ్వరంలో అవినీతి?లిక్కర్ స్కామ్ లో కవిత

బిఆర్ ఎస్ ప్రభుత్వంలో కాళేశ్వరం ప్రాజెక్ట్ లో భారీ అవినీతికి పాల్పడిందంటూ ఆరోపించారు.. అలాగే ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కెసిఆర్ కుమార్తె కవిత కమిషన్లు తీసుకున్నారని ఆరోపించారు. ఈ స్కామ్ లోఆమెకు భాగస్వామ్యం ఉందంటూ చెప్పారు.. అవినీతికి ఎవరు పాల్పడినా సహించబోనని, ఎంతటి పెద్దవారైన జైలుకు పంపుతానని తేల్చి



చెప్పారు.. తెలంగాణ కలలను కాంగ్రెస్ నాశనం చేసిందన్నారు. కొత్తగా ఇక్కడ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇక్కడ దోచి ఢిల్లీ పార్టీ కి పంపుతుందని ధ్వజమెత్తారు.. తెలంగాణలో కాంగ్రెస్ బి ఆర్ ఎస్ రెండు ఒక్కటే అన్నారు.

### 400 సీట్లలో గెలుపు తధ్యం

జూన్4న వచ్చే ఫలితాల్లో ఎన్డీయే 400 సీట్లు గెలవాలని ఆకాంక్షించారు. విపక్షాల ఇండియా కూటమిలో ఐక్యత లేదన్నారు. కూటమిలో పార్టీలన్ని ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నారన్నారు. ముంబయిలో జరిగిన రాహుల్ గాంధీ న్యాయ జోడో యాత్రను ప్రస్తావిస్తూ విపక్షాల అనైక్యత ఆసభలో కనిపించిందన్నారు. రాహుల్‌గాంధీ శక్తిపై తమ పోరాటం అన్నారని.. శక్తి ఆశీర్వాదం ఎవరికి ఉందో జూన్ 4న తేలిపోతుందన్నారు. శక్తిని నాశనం చేయాలని విపక్ష కూటమి భావిస్తోందన్నారు.

### శక్తిని ఎవరైనా నాశనం చేయగలరా..

శక్తిని వినాశనం చేస్తానని ఎవరైనా అంటారా అని మోదీ ప్రశ్నించారు. శక్తి వినాశనం చేసేవాళ్లకు.. శక్తి పూజ చేసే వాళ్లకు మధ్య పోరాటం జరుగుతుందని పేర్కొన్నారు. శక్తి రూపంలో మహిళలు తనను ఆశీర్వదించేందుకు వచ్చారని, ఇది తన భాగ్యమని తెలిపారు. శక్తి స్వరూపులైన ప్రతి మాత, సోదరి, కుమార్తెలకు తాను పూజారినని చెప్పారు. శక్తి స్వరూపులైన మహిళల రక్షణ కోసం తాను ప్రాణాలు అర్పించేందుకు సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు. తాను భారతమాత పూజారినని పేర్కొన్నారు.

చంద్రయాన్ విజయవంతమైన ప్రాంతాన్ని కూడ శివశక్తి అని పేరు పెట్టుకున్న విషయాన్ని మోడీ గుర్తు చేశారు. శక్తిని నాశనం చేసేవారికి, శక్తిని పూజించేవారికి మధ్య పోరాటం సాగుతుందన్నారు.

# ఆరు రాష్ట్రాల్లో హోంశాఖ అధికారులపై ఇసి వేటు

న్యూఢిల్లీ మార్చ్ 18 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: లోక్‌సభ ఎన్నికలలో అన్ని రాజకీయ పార్టీలకు సమాన అవకాశాలు కల్పించేందుకు తీసుకునే చర్యలలో భాగంగా గుజరాత్, ఉత్తర్ ప్రదేశ్, బీహార్, జార్ఖండ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలలో హోం కార్యదర్శులను తొలగించాలని, ఎన్నికల కమిషన్ సోమవారం ఆదేశాలు జారీచేసింది. పశ్చిమ బెంగాల్ పోలీసు డైరెక్టర్ జనరల్‌ను కూడా తొలగించాలని ఇసి ఆదేశించింది. అంతేగాక మిజోరం, హిమాచల్ ప్రదేశ్‌లోని సాధారణ పరిపాలనా శాఖల(జిఏడి)కు చెందిన కార్యదర్శులను కూడా తొలగిస్తూ ఉదేశాలు ఇసి ఆదేశాలు జారీచేసింది. ఈ నెల 16న(శనివారం) లోక్‌సభ, నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించిన సిఇసి రాజీవ్ కుమార్ బృహన్‌ముంబై మున్సిపల్ కమిషనర్ ఇక్బాల్ సింగ్ ఛాహల్, అదను కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లను కూడా తొలగిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. మూడేళ్ల పదవీకాలాన్ని పూర్తి చేసుకున్న లేదా తమ సొంత జిల్లాలలో పనిచేస్తున్న ఎన్నికల సంబంధిత విధులను నిర్వర్తిస్తున్న అధికారులందరినీ బదిలీ చేయాలని అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలను కమిషన్ ఆదేశించింది. కొన్ని మున్సిపల్ కమిషనర్లు, కొందరు అదనపు, డిప్యూటీ మున్సిపల్ కమిషనర్లకు సంబంధించి మహారాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలను అమలు చేయలేదు. దీనిపై ఆ రాష్ట్ర చీఫ్ సెక్రటరీపై అసంతృప్తిని వ్యక్తం చేసిన ఎన్నికల కమిషన్ బృహన్‌ముంబై మున్సిపల్ కార్పొరేషన్‌కు సంబంధించిన కమిషనర్, అదనపు, డిప్యూటీ కమిషనర్లను వెంటనే బదిలీ చేయాలని ఆదేశించింది. మహారాష్ట్రలోని ఇతర మున్సిపల్ కార్పొరేషన్లకు సంబంధించిన కమిషనర్లు, అదనపు, డిప్యూటీ కమిషనర్లను కూడా ఇదే ప్రకారం బదిలీ చేయాలని చీఫ్ సెక్రటరీని ఇసి ఆదేశించింది. సోమవారం నాడిక్కడ సమావేశమైన సిఇసి రాజీవ్ కుమార్, ఎన్నికల కమిషనర్లు జ్ఞానేష్ కుమార్, సుఖ్‌బీర్ సింగ్ సంధు ఈ మేరకు నిర్ణయాలు తీసుకున్నారు.

## ఓటు ఫ్రం హోం కోసం ఏప్రిల్ 22 లోపు అర్హులు దరఖాస్తులు చేసుకోవాలి

### - తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి(సీఈవో) వికాస్ రాజ్

హైదరాబాద్ మార్చ్ 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ): లోక్‌సభ ఎన్నికలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి(సీఈవో) వికాస్ రాజ్ స్పష్టం చేశారు. సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ నేపథ్యంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఓటు ఫ్రం హోం కోసం ఏప్రిల్ 22 లోపు అర్హులు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఇందుకు ఫారం –డీ పంపిణీ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. ఆర్వో వద్ద పోస్టల్ బ్యాలెట్ ప్రింటింగ్ ఉంటుందని తెలిపారు. గతేడాది అసెంబ్లీ ఎన్నికల వేళ 2.09 లక్షల మంది పోస్టల్, హోం ఓటింగ్‌ను వినియోగించుకున్నారని గుర్తు చేశారు. చంచల్‌గూడలో ఈవీఎం బ్యాలెట్ పేపర్ల ప్రింటింగ్ జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో 85 ఏండ్లు దాటిన వృద్ధులు 1.85 లక్షల మంది, దివ్యాంగ ఓటర్లు 5.26 లక్షల మంది ఉన్నారని పేర్కొన్నారు. మొత్తం 90,365 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అభ్యర్థుల నామినేషన్ల ఉపసంహరణ తర్వాత మూడు, నాలుగు రోజుల్లో హోమ్ ఓటింగ్‌కు అవకాశం కల్పిస్తామని సీఈవో పేర్కొన్నారు.

## 21లోగా బాండ్ల నంబర్లు చెప్పాలి: ఎస్బీఐకి సుప్రీం ఆదేశం

న్యూ ఢిల్లీ మార్చ్ 18 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);ఎన్నికల బాండ్లకు సంబంధించిన యునిక్ సీరియల్ నంబర్లను కేంద్ర ఎన్నికల సంఘానికి ఇవ్వకపోవడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. ఈ నెల 21వ తేదీలోగా తమ వద్ద ఉన్న అన్ని వివరాలను ఇవ్వాలని ఎస్బీఐని ఆదేశించింది. ఏ పార్టీకి ఎవరు ఎంత ఇచ్చారో తెలియజేసే నంబర్లతోపాటు అన్ని వివరాలను ఎన్నికల సంఘానికి ఇచ్చి తీరాలని సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. అన్ని వివరాలను సమర్పించామని పేర్కొంటూ 21వ తేదీ సాయంత్రం ఐదు గంటలలోగా అఫిడవిట్ దాఖలు చేయాలని ఎస్బీఐని ఆదేశించింది. ఎస్బీఐ ఇచ్చిన వివరాలను వెంటనే తమ వెబ్ సైట్లో అప్ లోడ్ చేయాలని ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది.

## పెళ్లి బరాత్‌లో డ్యాన్స్ చేస్తూ యువకుడి మృతి

పెద్దపల్లి, మార్చి 18: పెళ్లి ఊరేగింపు సందర్భంగా డ్యాన్స్ చేస్తూ ఓ యువకుడు గుండెపోటుతో కుప్పకూలి పోయాడు. గమనించిన స్థానికులు దవాఖానకు తరలించినా అప్పటికే మృత్యువాతపడ్డాడు. పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం కొలనూర్ గ్రామంలో జరిగిన ఈ విషాద ఘటనకు సంబంధించి స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కరీంగనర్ మండలం తీగలగుట్టపల్లికి చెందిన విజయ్‌కువార్(33) పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం హరిపురంలోని స్నేహితుడి పెండ్లి విందు వేడుకలో పాల్గొనడానికి ఆదివారం సాయంత్రం వచ్చాడు.

విందు జరిగిన అనంతరం ఇదే మండలంలోని కొలనూర్‌లో విజయ్‌కుమార్ మిత్రుడికి తెలిసిన స్నేహితుడి పెళ్లి బరాత్ రాత్రి జరుగుతుండగా మిత్రుడి విజ్ఞప్తి మేరకు ఆ కార్యక్రమానికి కూడా హాజరయ్యాడు.

ఇందులో గంటల తరబడి డ్యాన్స్ చేస్తుండగా అర్ధరాత్రి వేళ ఒక్కసారిగా కుప్పకూలాడు. గమనించిన స్థానికులు వెంటనే దవాఖానకు తరలించగా, అప్పటికే గుండెపోటుతో మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

## ఆశ్రమ పాఠశాల వార్డెన్ సస్పెండ్.. ఇద్దరికి షోకాజ్ నోటీసులు



ఆదిలాబాద్, మార్చి 18: మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాల వార్డెన్‌ను సస్పెండ్ చేసినట్లు ఐటీడీఏ పీఓ కుష్బూ గుప్తా తెలిపారు. సోమవారం పాఠశాలను పీఓ ఆకస్మికంగా తనిఖీ చేయగా ఆ సమయంలో పాఠశాలలో విధుల్లో ఉండాల్సిన కమాటి, వాచ్‌మెన్ మహేందర్, విజయ్ అందుబాటులో లేకపోవడంతో వారిపై మండిపడ్డారు. పదో తరగతి గదిలో విద్యార్థులకు సరిపడా సౌకర్యాలు లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. వేసవి ప్రారంభమైనా ఫ్యాన్‌లు తిరగకపోవడంతో సంబంధిత అధికారి పై మండిపడ్డారు. వార్డెన్‌ను సస్పెండ్ చేస్తూ మరో ఇద్దరికి (మహేందర్, విజయ్) షోకాజ్ నోటీసులు ఇస్తూ ఐటీడీఏ డీడీ కి ఉత్తర్వులు జారీ చేశారు. అనంతరం విద్యార్థులను మెనూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. బోధన వ్యవహారాలను నిశితంగా పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు విధులకు గైర్హాజరైతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# చెక్‌పోస్ట్‌ల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలి:జిల్లా కలెక్టర్




ఖమ్మం, మార్చి 18:(నేటినిజం ప్రతినిధి): చెక్‌పోస్ట్‌ల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. లోకసభ సాధారణ ఎన్నికల సందర్భంగా స్థానిక కాల్వఒడ్డు, నయాబజార్ వద్ద ఏర్పాటు చేసిన ఎస్‌ఎస్టి చెక్ పోస్ట్ ను సోమవారం కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పటిష్ట నిఘా చర్యలు చేపట్టి విస్తృత తణిఖీలు నిర్వహించాలని, నగదు, మద్యం రవాణాను నియంత్రించాలని అన్నారు. పోలీసు సిబ్బంది విధులు నిర్వహణ, ఎన్ని వాహనాలు తనిఖీ చేసింది అడిగి తెలుసుకున్నారు. ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని ఆయన తెలిపారు. సిసి కెమెరాల ఏర్పాటు చేయాలన్నారు. వాహనాల తనిఖీ సంబంధించి రిజిస్టర్‌ను నిర్వహించాలన్నారు. ప్రతి చెక్ పోస్ట్ లో వీడియోగ్రఫీకి చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. అప్రమత్తంగా వుంటూ, 24 గంటల పటిష్ట నిఘా పెట్టాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం అర్బన్ తహశీల్దారు సిహెచ్.స్వామి, అధికారులు తదితరులు ఉన్నారు.

# దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలి

## -స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఫిర్యాదు

హైదరాబాద్ మార్చ్ 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఫిర్యాదు చేశారు. స్పీకర్‌కు ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యేల్లో పాడి కౌశిక్ రెడ్డి, కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్, బండారు లక్ష్మారెడ్డితో పాటు పలువురు నాయకులు ఉన్నారు. ఈ సందర్భంగా పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ తరపున గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన దానం నాగేందర్‌పై చర్యలు తీసుకోవాలని స్పీకర్‌ను కోరామని తెలిపారు. యాక్షన్ తీసుకుంటామని స్పీకర్ చెప్పినట్లు పేర్కొన్నారు. ఒక పార్టీ తరపున గెలిచి మరో పార్టీలో చేరే ఎమ్మెల్యేలను రాళ్లతో కొట్టి చంపాలని మాట్లాడిన రేవంత్ రెడ్డి.. ఇప్పుడు మా పార్టీలో గెలిచిన ఎమ్మెల్యేలను ఎలా తీసుకుంటారు అని ప్రశ్నించారు. నోటికొచ్చినట్లు మాట్లాడటం సరికాదని రేవంత్‌పై కౌశిక్ రెడ్డి మండిపడ్డారు.

# సాగు- ఐఓటి & ఎఐల ద్వారా డిజిటల్ వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడం అన్న అంశంపై ఐటీయు/ ఎఫ్ ఎ ఒ వర్క్‌షాప్

న్యూఢిల్లీ, మార్చి 18:రేపటి సాగుః ఐఒటి ఒ ఎఐల ద్వారా డిజిటల్ వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడం అన్న అంశంపై ఐక్యరాజ్య సమితికి చెందిన, ఆహార, వ్యవసాయ సంస్థ (ఎఫ్ ఒఎ) సహకారంతో అంతర్జాతీయ టెలికమ్యూనికేషన్స్ యూనియన్ (ఐటీయు) ఒక వర్క్‌షాప్‌ను నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమాన్ని టెలికమ్యూనికేషన్స్ విభాగానికి (డిఒటి) చెందిన టెలికమ్యూనికేషన్ ఇంజినీరింగ్ సెంటర్ (టిఇసి), ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ఐసిఎఆర్), కేంద్ర వ్యవసాయ, రైతాంగ మంత్రిత్వ శాఖ పరిధిలోని వ్యవసాయ పరిశోధన, విద్య విభాగం (డిఎఆర్ఇ) కలిసి నిర్వహిస్తున్నాయి.

ఈ వర్క్‌షాప్ జాతీయ రాజధాని లోని ఇకార్ (ఐసిఎఆర్)కు చెందిన నేషనల్ అగ్రికల్చరల్ సైన్స్ కాంప్లెక్స్ (ఎన్ ఎఎస్‌సి – జాతీయ వ్యవసాయ విజ్ఞాన సముదాయం )లో 18 మార్చి 2024న జరుగనుంది. ఈ వర్క్‌షాప్ అనంతరం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ – కృత్రిమ మేధ), ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఒటి) ఫర్ డిజిటల్ అగ్రికల్చర్ (ఎఫ్ జి–ఎ14ఎ)పై ఐటియు/ ఎఫ్ ఎఒ ఫోకస్ గ్రూప్ 9వ సమావేశం 19 మార్చి 2024న అదే ఆవరణలో జరుగనుంది.

అంతర్జాతీయ భాగస్వాములు సహా దాదాపు 200మంది ప్రతినిధులు ఇందులో పాలుపంచుకుంటారని అంచనా. వ్యవసాయంలో సంపూర్ణ పరివర్తనను తెచ్చేందుకు సిద్ధంగా ఉన్నవ్యవసాయం 4.0గా తరచు ప్రస్తావనకు వచ్చే ఈ ఉద్భవిస్తున్న క్షేత్రంలో తమ అనుభవాలను వారు పంచుకోనున్నారు. ఇందులో ఐటియు సభ్య దేశాలు, రంగ సభ్యులు, అసోసియేట్లు, ఐటియు విద్యావేత్తలు, ఐటియులో సభ్యులైన దేశాల నుంచి వచ్చిన వ్యక్తులతో పాటు అంతర్జాతీయ, ప్రాంతీయ, జాతీయ సంస్థలు హైబ్రిడ్ పద్ధతిలో ఇందులో పాల్గొనేందుకు అందుబాటులో ఉంటుంది.

సంప్రదాయ వ్యవసాయ పద్ధతులకు పెరుగుతున్న ప్రపంచ జనాభా, పర్యావరణ మార్పులు సవాళ్ళు విసురుతున్న నేపథ్యంలో స్థిరమైన ఆహారోత్పత్తికి సాంకేతికతను ఉపయోగించడం తప్పనిసరి అవుతున్నది. ఈ వర్క్‌షాప్ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఒటి), ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ / మెషీన్ లెర్నింగ్ (ఎఐ/ ఎంఎల్), అన్‌మాన్డ్ ఏరియల్ వెహికల్స్ (యుఎవిలు– మానవరహిత వాయుగత వాహనాలు – డ్రోన్ల వంటివి), ఇతర అత్యాధునిక సాంకేతికతలను వ్యవసాయంలో పంటకోతల నిర్వహణ నుంచి మార్కెటింగ్ సహా ఉత్పత్తి నుంచి వినిమయం వరకూ విలువ గొలుసు వ్యాప్తంగా అనువర్తింపచేసేందుకు అవకాశాలను అన్వేషించనున్నారు. రైతులకు వాస్తవ సమయ డేటా, ప్రెడిక్టివ్ అనలెటిక్స్, ఆచరణీయ అంతర్దృష్టులను రైతుకు అందించడం ద్వారా వ్యవసాయాన్ని ఈ సాంకేతి కతలు ఎలా విప్లవీకరించగలదనే విషయంపై ఈ వర్క్‌షాప్ పరిశోధిం చనుంది.

అంతేకాకుండా, ఈ వర్క్‌షాప్ సందర్భంగా, వ్యవసాయాన్ని విప్లవీకరించడంః వ్యవసాయ డిజిటల్ పరివర్తనపై సాంకేతిక నివేదికను విడుదల చేయనున్నారు. ఈ నివేదిక వ్యవసాయ రంగంలోని భాగస్వాములకు ఆహార ఉత్పత్తిలో స్థిరత్వం, సామర్థ్యం, స్థితిస్థాపకతని ముందుకు తీసుకువెళ్ళేందుకు సాంకేతిక శక్తిని ఉపయోగించుకోవడంపై నిర్ణయాలు తీసుకునేందుకు మార్గదర్శనం చేసే ఒక ఉల్లేఖన పత్రంలా ఉపయోగపడనుంది.

# శాస్త్రీయ జానపద కళలు మన జాతి సంపద

## -మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల చారి

హైదరాబాద్, మార్చి 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్)): శాస్త్రీయ జానపద




కళలు మన దేశ వారసత్వ సంపదలని డా!! వేణుగోపాల చారి అన్నారు.సృజన అర్ట్ థియేటర్స్ 34 వ వార్షికోత్సవం సందర్భంగా సీల్ వెల్ సౌజన్యంతో రవీంద్ర భారతిలో వైభవంగా నిర్వహించిన కళాసౌరభ 2023 కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.చిన్నారులకు మన సాంప్రదాయం సాంస్కృతిక కళల పట్ల ఆసక్తి కలిగించి వారి ప్రతిభలకు పట్టం కట్టాలని,ఈ దిశగా తల్లి తండ్రులు గురువులు తమ దృష్టిని సారించాలని ఆయన కోరారు. సరస్వతి ప్రసన్న దైవజ్ఞ శర్మ సభకు అధ్యక్షత వహించగా, నృత్య గురు వులు ఝాన్సీరాం, హరిణి కందాళ, స్వరాజ్య లక్ష్మి, రాధికా శ్రీ నివాస్, సంస్థ అధ్యక్షులు పురుషోత్తం నారగౌని , వ్యాఖ్యన బ్రహ్మ గాంధీ, సీనియర్ జర్నలిస్టు రత్నాకర శర్మ లు అతిథు లుగా పాల్గొన్న ఈ వేడుకలలో చి న్నారుల నృత్యాలు ఆకట్టుకున్నాయి.గురువులకు నాట్య మయూరి, నర్తనబాలలకు నాట్య దీప్తి పురస్కారాలు ప్రదానం చేశారు.

# ప్యాకేజీల కోసం కాదు.. ప్రజా సేవ కోసమే..

## -స్పష్టం చేసిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

హైదరాబాద్ మార్చ్ 18 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); : ప్యాకేజీల కోసం కాదు.. ప్రజా సేవ కోసమే బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సమక్షంలో ఇవాళ పార్టీలో చేరుతున్నట్లు ఆర్ఎస్పీ ప్రకటించారు. తెలంగాణ భవన్‌లో జయశంకర్ సార్ విగ్రహానికి నివాళులర్పించి అనంతరం ఆర్ఎస్పీ మీడియాతో మాట్లాడారు.తెలంగాణ ఉద్యమ నేత, బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపకులు కేసీఆర్ నాయకత్వంలో పని చేసే అవకాశం రావడం చాలా ఆనందంగా ఉంది. తెలంగాణ భవన్‌కు సాదరంగా ఆహ్వానించి, అక్కున చేర్చుకున్న బీఆర్ఎస్ నాయకత్వానికి హృదయపూర్వక వందనాలు. నన్ను నమ్మి చివరి వరకు నాతో ప్రయాణం చేసేందుకు వచ్చిన ఆప్తులకు కూడా ధన్యవాదాలు. నన్ను అక్కున చేర్చుకుని ఇంత దూరం నడిపించిన తెలంగాణ ప్రజానీకానికి పాదాభివందనాలు తెలిపారు ఆర్ఎస్పీ.

### తెలంగాణ వాదం, బహుజన వాదం రెండూ ఒక్కటే

తెలంగాణ వాదం, బహుజన వాదం రెండూ ఒక్కటే. ప్రాణహిత, గోదావరి నదులు కలిసినట్లు, కృష్ణా, తుంగభద్ర నదులు ఏ విధంగా కలుస్తాయో.. ఆ మాదిరిగానే తెలంగాణ వాదం, బహుజన వాదం ఒక్కటే. తరతరాలుగా అణిచివేతకు గురైన తెలంగాణకు కేసీఆర్ విముక్తి కల్పించారు. బహుజనులు కూడా అణిచివేతకు గురయ్యారు. వారికి విముక్తి కల్పించి వారిని వెలుగు వైపు నడిపించింది బహుజన వాదం అని ఆర్ఎస్పీ తెలిపారు.

### కేసీఆర్ అధికారంలో లేరు.. కానీ ప్రజల గుండెల్లో ఉన్నారు..

కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ గత పదేండ్లలో స్వర్ణయుగాన్ని చూసింది. తెలంగాణ అభివృద్ధి కోసం గొప్ప పునాది వేయబడింది. కేసీఆర్ అధికారంలో లేరు కానీ ప్రజల గుండెల్లో ఉన్నారు. చాలా మంది చాలా మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్‌ను వీడి వెళ్లిపోతున్నారు. కానీ మీరు బలంగా వచ్చారని బీఆర్ఎస్ సీనియర్లు అన్నారు. బహుజన వాదం అంటే స్వార్థపరులు ఉండేది కాదు. బహుజనులు స్వార్థం కోసం రారు. సంపాదన కోసం రారు. బహుజన వాదులంతా కేసీఆర్ వెంట నడవాలని నిర్ణయించుకున్నారు. తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని నిర్ణయించుకుని వచ్చాం అని ఆర్ఎస్పీ తెలిపారు.

### నా గుండెల్లో బహుజన వాదం ఉంది..

ఈ మూడేండ్లు తన వెంటన నడిచిన వారందరికి చెబుతున్నాను. నా గుండెల్లో బహుజన వాదం ఉంది. మహనీయుల త్యాగాలు ఉన్నాయి. తెలంగాణ అమరవీరుల త్యాగాల సారాంశం ఉన్నది. వారు చూపించిన దిశ వైపే నడుస్తాను. నాలో ఎలాంటి స్వార్థం లేదు. దయచేసి నన్ను అర్థం చేసుకోండి. నా గుండెల్లో త్యాగధనులు చూపించిన దిశనే ఉంది. ఆ దిశలోనే నడుస్తాను అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు.

# తిరుమలగిరి మున్సిపల్ చైర్ పర్సన్ రజని పదవికి రాజీనామా..

తిరుమలగిరి, మార్చి 18 సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మున్సిపల్ చైర్ పర్సన్ పోతరాజు రజని తన పదవితో పాటు 5వ వార్డ్ కౌన్సిలర్ పదవికి కూడా రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను జిల్లా కలెక్టర్ కు పంపారు.కాగా.. మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ లపై బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు, కాంగ్రెస్, బీజేపీ పార్టీలు అవిశ్వాసం కోరుతూ జిల్లా కలెక్టర్ కు వినతి సమర్పించి తీర్మానపత్రం అందజేసిన విషయం విధితమే. జిల్లా కలెక్టర్ ఈనెల 20వ తేదీన అవిశ్వాసం తేదీని ప్రకటించారు. ఈ తరుణంలో చైర్ పర్సన్ చైర్మన్ పదవికి కౌన్సిలర్ పదవికి రాజీనామా చేయడం మున్సిపాలిటీలో రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

# పదవ తరగతి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్, ఎస్పీలు.

సంగారెడ్డి మార్చి 18 (నేటి నిజం ప్రతినిధి) జిల్లా కేంద్రమైన సంగారెడ్డి లోని బాలికల ఉన్నత పాఠశాల, ఆర్నాల్డ్ ఉన్నత పాఠశాల (ప్రైవేట్) ల లో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, ఎస్పీ చెన్నూరు రూపేష్ లు తనిఖీ చేశారు.



పరీక్షా కేంద్రాలలో భద్రత ఏర్పాట్లను, పరీక్షా రాయడానికి వచ్చిన విధ్యార్థులకు ఉండవలసిన తాగునీటి సదుపాయం, అత్యవసర మెడికల్ సేవల ను పరిశీలించారు.

తెలంగాణ రాష్ట ప్రభుత్వం జారీచేసిన పరీక్షల నిర్వాహణ గైడ్ లైన్స్ పాటిస్తూ, విధ్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి కావలసిన అన్నిరకాల ఏర్పాట్లను పరీక్షా కేంద్రాలలో చేసి ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు.

ఈ సందర్భంగా ఎస్పీ రూపేష్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో వుంటుందని, పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.

పరీక్షా కేంద్రాల దగ్గర ఉన్నటువంటి అన్ని జిరాక్స్ సెంటర్స్ మూసివేయాలని ముందుగానే నోటీసులు జారీ చేసి, మూసివేయించడం జరిగింది అన్నారు. విద్యార్థులకు, ఇన్విజిలేటర్స్ మరియు ఎగ్జామ్ చీఫ్ సూపరింటెండెంట్స్ ఎవ్వరికి కూడా పరీక్ష కేంద్రంలోనికి ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులుతీసుకురావడానికి అనుమతులు లేవన్నారు. పరీక్షా కేంద్ర వద్ద ఏమైనాఅవా ంఛనీయ, సంఘటనలు జరిగినట్లైతే వెంటనే డయల్ 100 లేదా సమీప పోలీసు వారికి సమాచారం అందించాలని సూచించారు. తెలంగాణ రాష్ట రోడ్డు రావాణ శాఖ ఆద్వర్యంలో 10వ తరగతి పరీక్ష రాయడానికి వస్తున్న విధ్యార్థిని, విధ్యార్థులకు కల్పించిన ఉచిత బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవా లని సూచించారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ దేవదాస్, విద్యాశాఖ సం బంధిత అధికారులు, కే. శ్రీనివాస్ చార్యులు, విజయ భాస్కర్ పాల్గొన్నారు

# గ్రీన్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

## - బడ్జెట్లో కనీసం 5శాతం నిధులు కేటాయించాలి

## -పర్యావరణ బలోపేతానికి అవసరమైన చర్యలు కార్పొరేషన్ ద్వారా తీసుకోవాలి

## రేవంత్ సర్కారుకు 'ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ 'విజ్ఞప్తి

హైదరాబాద్ మార్చ్ 18 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: పర్యావరణాన్ని పటిష్ట పరచాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైనే ఉందని అందుకు ప్రత్యేకంగా "గ్రీన్ కార్పొరేషన్" ఏర్పాటు చేయాలని ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ ' రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. గ్రీన్ కార్పొరేషన్ కు రాష్ట్ర బడ్జెట్ లో 10 శాతం నిధులు కేటాయించాలని, వాటితో బయోడిగ్రేడబుల్ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఉత్పత్తులు పెంచడంతోపాటు చెట్లు నాటడం - సంరక్షించడం , సేంద్రియ వ్యవసాయం, చెరువుల సుందరీకరణ, సోలార్ విద్యుత్ ఉత్పత్తి, విద్యుత్ వాహనాలకు రాయితీలతోపాటు పర్యావరణ బలోపేతం కోసం ఆ నిధులు వినియోగించాలని కౌన్సిల్ అధ్యక్షులు రంగయ్య, జాతీయ సలహాదారులు డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి తదితరులు కోరారు. యుద్ధ ప్రాతిపదికన గ్రీన్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి పాలకమండలి నియమించి పర్యావరణ రక్షణకు ప్రభుత్వం అగ్రపీఠం వేయాలని కోరారు. ఇవాళ పర్యావరణ సమతుల్యత అధమ స్థాయికి చేరుకొని సమస్యలు చుట్టుముడుతున్న పరిస్థితుల్లో గ్రీన్ కార్పొరేషన్ ఏర్పాటు చాలా కీలకమని వారు స్పష్టం చేశారు.

# రాష్ట్రంలో చోటాభాయ్, రేవంత్ రెడ్డి, బడే బాయ్ ప్రధాని మోడీ.

## -సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్.

సంగారెడ్డి, మార్చి 18: (నేటినిజం ప్రతినిధి):రాష్ట్రంలో









చోటాభాయ్, రేవంత్ రెడ్డి, బడే బాయ్ ప్రధాని మోడీ ఒక్కటై కవితను అరెస్ట్ చేయించారని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆరోపించారు.

ఎమ్మెల్సీ కవిత అరెస్టును నిరసిస్తూ సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద, ప్రధాన రహదారిపై బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జిలు ధరించి రాస్తా రోకో నిర్వహించి మోడీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా చింతా ప్రభాకర్ మాట్లాడుతూ. కోర్టులో కేసు వాయిదా ఉండగా ఈడీ ఎలా అరెస్ట్ చేస్తారని, ఇది ముమ్మాటికీ రాజ్యాంగ విరుద్ధమని, బీజేపీ ఏకపక్ష ధోరణితో వ్యవరిస్తుందని ఫైర్ అయ్యారు.బీఆర్ఎస్ నాయకులను బెదిరిస్తున్నారని రాబోయే రోజుల్లో బీజేపీకి ప్రజలే తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని అన్నారు. అక్రమ అరెస్టులు చేయడం సరైంది కాదని నిరసన వ్యక్తం చేశారు....

ఈ కార్యక్రమంలో కాసాల బుచ్చిరెడ్డి, నరహరి రెడ్డి, బీరయ్య యాదవ్, డాక్టర్ శ్రీహరి, కాసాల రాంరెడ్డి, కొండల్ రెడ్డి మరియు మున్సిపల్ బీఆర్ఎస్ కౌన్సిలర్లు, వివిధ మండలాల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షు, కార్యదర్శులు, నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ అలంకారంలో నారసింహుడు

తిరుపతి, మార్చి 18: తెలంగాణలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదాద్రి శ్రీలక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కనులవిందుగా కొనసాగుతున్నాయి?ప్రతిరోజు ఉదయం రాత్రి స్వామి అమ్మవార్లను వివిధ సుగంధ రకాల పుష్పలతో అలంకరించి వాహన సేవలపై ఊరేగించారు. ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజైన నేడు నారసింహుడు శ్రీరామ అలంకారంలో హనుమంత వాహన పై భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారిని వజ్రవైడూర్యాలు, వివిధ రకాల సుగంధ విరజిల్లే పుష్పాలతో నయనమనోహరంగా అలంకరించారు. అర్చకులు, వేద పండితులు, వేదమంత్రాలు, వేదపారాయణ లు మంగళ వాయిద్యాల నడుమ అంగరంగ వైభవంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

నేటి రాత్రి స్వామివారికి తిరు కల్యాణ మహోత్సవం నిర్వహించనున్నారు. కాగా, గుట్టలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. ఉచిత దర్శనానికి గంటా 30 నిమిషాలు, రూ.150 ప్రత్యేక ప్రవేశ దర్శనానికి సుమారు గంట సమయం పడుతున్నది.

ఈ బ్రహ్మత్సవాల కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త నరసింహమూర్తి, ఈవో భాస్కరరావు, డిఇఓ దోర్బాల భాస్కర్, ఏఈవోలు రామ్మోహన్, జూసెట్టి కృష్ణ,రమేష్ బాబు, శ్రవణ్ కుమార్, రఘు, ఆలయ సిబ్బంది , భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.

# మల్కాజ్‌గిరిలో బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి



హైదరాబాద్, మార్చి 18: మల్కాజ్‌గిరి పార్లమెంటు స్థానంలో బీఆర్ఎస్‌నుభారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ పార్లమెంటు అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం కర్మాన్‌ఘాట్ కొత్తకాపు యాదవరెడ్డి గార్డెన్స్‌లో జరిగిన ఎల్బీనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ.. గ్రేటర్ హైదరాబాద్ నగరం ప్రపంచ పటంలో నిలిపిన ఘనత, ఐటీ అభివృద్ధికి కారణం కేసీఆరేనని అన్నారు.కేసీఆర్ హాయాంలో జరిగిన అభివృద్ధి కళ్లముందే ఉందన్నారు. మల్కాజ్‌గిరి పార్లమెంటు సభ్యుడుగా గెల్చిన రేవంత్‌రెడ్డి పార్లమెంటులోని ఏ ఒక్క నియోజకవర్గంలోనూ తిరుగలేదన్నారు.

ఇక బరిలో నిలుస్తున్న మరో వ్యక్తి హుజూరాబాద్ నుండి వచ్చాడని అన్నారు. తాను ఉప్పల్ నియోజకవర్గంలో ఉండే స్థానికుడినని, గెల్చినా స్థానికం గా ఉంటూ ప్రజలకు సేవ చేస్తానని అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో సుధీర్‌రెడ్డికి అందించిన మెజార్టీకి రెట్టింపు మెజార్టీని తనకు అందించాలని కోరారు.

KAARTHIKA DEVELOPERS

శ్రీకార్తీక డెవలపర్స్ సాహితీకిరణం సంయుక్త ఆధ్వర్యంలో
శ్రీ క్రోధి నామ సంవత్సర జాతీయ స్థాయి ఉగాది కవితలపోటీ ఫలితాలు

ప్రథమ బహుమతి:రూ॥2500/-నిశ్శబ్ద సౌందర్యం-పరిమి వెంకటసత్యమూర్తి హైదరాబాద్-సెల్:9447203234,
ద్వితీయ బహుమతి:రూ॥2000/- మళ్ళీ వాడొకసారి నవ్వుతాడు-పొత్తూరి సీతారామరాజు కాకినాడ-సెల్:9948849607,
తృతీయ బహుమతి రూ॥1500/- అల్ట్రామోడరన్-షేక్ కాశింబి గుంటూరు-సెల్:9052216044,
రెండు ప్రత్యేక బహుమతులు: ఒక్కొక్కటి రూ॥1000/-
1) దయచేసి మా చీరల వెల అడక్కండి బి.కళాగోపాల్ నిజామాబాద్ సెల్:9441631029,
2) నవభారతంలో సామాన్యుడి జీవితం కోనేటి నరేష్ ఎబిపల్లి సెల్:8499847863.

బహుమతి ప్రదానోత్సవం ఏప్రియల్ 2024లో సాహితీకిరణం బ్రాంచి కార్యాలయం పొత్తూరులో నిర్వహించే 'ఉగాది సంబరాలు'లో జరుగుతుంది. విజేతలు తప్పక విచ్చేసి బహుమతి స్వీకరించవలసివుంది.

బహుమతి ప్రదాత వి.వి.రాఘవరెడ్డి సెల్:9866332738
డా॥పులివర్తి కృష్ణమూర్తి కవి,రచయిత, విమర్శకులు న్యాయనిర్ణేత సెల్:9949092761
పొత్తూరి సుబ్బారావు సంపాదకులు

# బీజేపీ ప్రభుత్వాన్ని గద్దెదించుదాం:పిడిఎస్యు,పివైఎల్

**- భగత్ సింగ్ 93వ వర్ధంతి సభల పోస్టర్ ఆవిష్కరణ**

**- విద్యార్థి,నిరుద్యోగులను విస్మరించిన బిజెపి అభ్యర్థులను నిలదీద్దాం:నామాల ఆజాద్,ఎన్వి రాకేష్**




ఖమ్మం, మార్చి 18:(నేటినిజం ప్రతినిధి): నరేంద్ర మోడీ ప్రభుత్వం విద్యార్థి యువజన వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ మతవిద్వేషాలు రెచ్చగొడుతూ చేస్తున్న ప్రజా వ్యతిరేక పాలనకు చరమగీతం పాడాలని పిడిఎస్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.ఆజాద్, పివైఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్వి రాకేష్ లు పిలుపునిచ్చారు. స్థానిక రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో భగత్ సింగ్ 93వ వర్ధంతి సభల పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గత పది సంవత్సరాలుగా పరిపాలించిన బీజెపి ప్రభుత్వం నేడు మరొకసారి అవకాశం ఇవ్వమని మోడీ అడుగుతున్న నేపథ్యంలో వారు యువతకు, విద్యార్థికి ఇచ్చిన హామీలు అమలులో వివరిస్తూ ఓట్లు అభ్యర్థించాలన్నారు. తెలంగాణ, ఆంధ్ర విభజన హామీల అమలులో భాగంగా ఐఐఎం, ఐఐటీలను, కేంద్రీయ విద్యాలయాలను ఏర్పాటు ఎందుకు చేయలేదు? సమాధానం చెప్పాలన్నారు. నిరుద్యోగ యువతకు రెండు కోట్ల ఉద్యోగాల హామీ ఎంతవరకు అమలు చేశారో యువతకు వివరించాలన్నారు. విదేశాల్లో దాగివున్న నల్లధనాన్ని దేశానికి తీసుకువచ్చి ప్రతి ఒక్కరి బ్యాంక్ అకౌంట్లో డబ్బులు వేస్తామన్న హామీ ఎంతమందికి వేశారో చెప్పాలన్నారు.

ఇవి ఏవీ చెప్పకుండా విద్యారంగాన్ని విధ్వంసం చేయడం కోసం నూతన జాతీయ విద్యా విధానం పేరుతో విద్యా కాషాయీకరణ చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. విద్యాసంస్థలలో ఖాళీగా ఉన్న అధ్యాపక, అధ్యాపకేతర పోస్టులను ఎందుకు భర్తీ చేయట్లేదని వారు ప్రశ్నించారు. విశ్వ విద్యాలయాలలో కులం మతం పేరుతో విద్వేషాలు రెచ్చగొడుతూ లబ్ధి పొంది నేడు దేశవ్యాప్తంగా వారు చేసిన అభివృద్ధి పేరుతో కాకుండా అయోధ్య పేరుతో మతం పేరుతో విద్వేష రాజకీయాలు చేసే నరేంద్ర మోడీ కుట్రలను ప్రజలు తిరస్కరించాలన్నారు.

దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ లా స్ఫూర్తితో మతోన్మాద బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించడం కోసం మార్చ్ 23న 93వ వర్ధంతి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా విద్యార్థి, యువతను చైతన్యవంతం చేసే దిశగా సభలు సమావేశాలు నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్, వి.వెంకటేష్, పివైఎల్ జిల్లా ఉపాధ్యక్షులు మోహన్ రెడ్డి, సహాయ కార్యదర్శులు భరత్, సురేష్, పిడిఎస్యు,పివైఎల్ జిల్లా నాయకులు వెంకటేష్, సతీష్, కరుణ్, పృధ్వీ, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# దర్యాప్తు సంస్థ కోర్టుకు ధిక్కరణకు పాల్పడింది

**-సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన ఎమ్మెల్సీ కవిత**

హైదరాబాద్ మార్చ్ 18 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: సర్వోన్నత న్యాయస్థానంలో విచారణ జరుగుతుండగానే తనను అరెస్టు చేశారని, దర్యాప్తు సంస్థ కోర్టుకు ధిక్కరణకు పాల్పడిందని ఎమ్మెల్సీ కవిత సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దర్యాప్తు సంస్థపై తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గతంలో విచారణ సందర్భంగా సమన్లు జారీచేయబోమని కోర్టుకు చెపి అక్రమంగా తనను అరెస్టు చేశారని అందులో పేర్కొన్నారు. ఈ మేరకు కవిత తరఫు న్యాయవాది మోహిత్ రావు సోమవారం ఉదయం 6.30 గంటలకు ఆన్‌లైన్‌లో పిటిషన్ వేశారు.కాగా, ఆదివారం ఎమ్మెల్సీ కవితను ఢిల్లీలోని ఈడీ కార్యాలయంలో విచారించారు. విచారణ సందర్భంగా ఈడీ అధికారులు అడిగిన ప్రశ్నలకు ఆమె సమాధానం ఇచ్చినట్టుసమాచారం. విచారణను అధికారులు వీడియో రికార్డు చేసినట్టు తెలిసింది. విచారణ అనంతరం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, ఆమె భర్త అనిల్, న్యాయవాది మోహిత్‌రావు కవితను కలిశారు. అధికారులు అడిగిన ప్రశ్నలకు తాను సమాధానం చెప్తూనే తనపై మోపిన అభియోగాలన్నీ అభియోగాలుగానే మిగిలిపోతాయని, తాను కడిగిన ముత్యంలా బయటికొస్తానని ఆమె వారితో పేర్కొన్నట్టు సమాచారం. కాగా, సోమవారం ఎమ్మెల్సీ కవిత సమీప బంధువులు, ఆమె వ్యక్తిగత సిబ్బంది కొందరు ఆమెను కలిసే అవకాశం ఉన్నది.

# వేములవాడ రాజరాజేశ్వర స్వామి దర్శించుకున్న ఐజి



రాజన్న సిరిసిల్ల, మార్చి 18:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారిని ఐజీ రంగనాథ్ దంపతులు సోమవారం దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఐజీ రంగనాథ్ దంపతులను అర్చకులు ఆలయంలోకి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రధాన మొక్కుబడి అయిన కోడె మొక్కులు వారు చెల్లించుకున్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకొన్నారు. ఆశీర్వ చనం మండపంలో అర్చకులు స్వామివారి తీర్థప్ర సాదాలు అందించి ఆశీర్వచనం చేశారు.

# నీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చర్యలు.. బల్దియా కమిషనర్ అశ్విని



వరంగల్, మార్చి 18:నీటి సరఫరా లో ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ధర్మసాగర్ రిజర్వాయర్ తో పాటు వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ ను కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి నీటి సరఫరా తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ధర్మసాగర్ ఇంటెక్ వెల్ ను పరిశీలించిన కమిషనర్ రిజర్వాయర్ నుండి బల్దియా పరిధిలోని మూడు ఫిల్టర్ బెడ్ లకు నీరు చేరే విధానం తో పాటు స్థానికం గా ఉన్న ల్యాబ్ లో నీటి నాణ్యత నిర్ధారణ విధానాన్ని, క్లోరినేషన్ ప్రక్రియ తో పాటు నిర్వహించు రిజిస్టర్ వివరాలను సిబ్బందిని కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమం లో దేవాదుల నుండి ఎల్ ఎం డి నుండి రిజర్వాయర్ లోకి నీరు చేరే ప్రక్రియను అధికారులు కమిషనర్ కు వివరించారు.

మిషన్ భగీరథ అధికారులతో మాట్లాడిన కమిషనర్ గత 5 సం.ల నుండి నీటి సరఫరా లో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా అని అడిగి తెలుసుకొని వేసవి లో నీటి ఎద్దడి తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నీటి సరఫరా విధానాలకు సంబందించి బల్దియా తరపున ఎలాంటి సహకారం అవసరం ఉన్న తమ దృష్టికి తేవాలని అన్నారు. అనంతరం వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ ను సందర్శించి నిర్వహిస్తున్న నీటి శుద్దీకరణ ప్రక్రియను అధికారులను అడిగి తెలుసుకొని ఫ్లో మీటర్ పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ లు రాజయ్య బిఎల్ శ్రీనివాస రావు డీఈలు సంతోష్ అజ్మీరా శ్రీకాంత్, మిషన్ భగీరథ డి ఈ జీవన్, ఎ ఈ ఈ మహేష్ పాల్గొన్నారు.

# సీరియల్స్ పై కాదు..స్వయం ఉపాదిపై దృష్టి పెట్టండి

**- బోడుప్పల్ మునిసిపల్ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మిరవి గౌడ్ పిలుపు**

**-15వ డివిజన్ లో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంబించిన డిప్యూటీ మేయర్**



హైదరాబాద్ మార్చ్ 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );మహిళలు టివి సీరియల్స్ పై కాకుండా స్వయం ఉపాదిపై దృష్టి పెట్టాలని బోడుప్పల్ మునిసిపల్ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మిరవి గౌడ్ పిలుపు నిచ్చారు. బోడుప్పల్ మునిసిపల్ పరిధిలోని 15 డివిజన్ సూరజ్ నగర్ కాలనీ లో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ఇంచార్జ్ సిగురు. రేణుక - రవికుమార్ తో కలిసి ఆమె ప్రారంబించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ టివి సీరియల్స్ కు కేటాయించే సమయం లో కనీసం సగం సమయాన్నైనా కుట్టు మిషన్ లాంటి స్వయం ఉపాది పై కేటాయిన్చినట్లయితే కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉండే వారమవుతామన్నారు. ఈ శిక్షణ కేంద్రం రాజకీయాలకు అతీతంగా, పార్టీలకు అతీతంగా కేవలం సామాజిక సేవ దృక్పథం తో నిర్వహించబడుతుందని ఇట్టి సదవకాశాన్ని ప్రతి ఒక్క మహిళా సద్వినియోగం చేసుకోవాలన్నారు. కాబట్టి నేర్చుకోవాలని ఉత్సాహం వున్నా ప్రతి ఒక్కరు ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా లబ్ది పొందవచ్చునన్నారు. సామాజిక సేవ కార్యక్రమం చేపట్టినందుకు అభినందించటం తో పాటు ఇక ముందు ఇలాంటి అనేక సామాజిక కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్నలని ఎల్లా ందాలని ఆకాంక్షించారు.అనంతరం సిగురు. రేణుక - రవికుమార్ మాట్లాడుతూ తాము తమ సొంత నిధులతో ఈ కుట్టు శిక్షణా కీన్ద్రాన్ని ప్రారంబించినట్లు తెలిపారు.15వ డివిజన్ లో వున్న అన్ని కాలనీలలలో గత పది సంవత్సరాలుగా అనేక అభివృద్ది మరియు సామాజిక కార్యక్రమాలు తమ సొంత నిధులతో చేసినట్టు తెలియజేసారు.ఇప్పటి నుండి సురజ్నగర్ కాలనీల అభిరుద్దితో పాటు, కాలనీల ప్రజలు స్వయం సంవృద్ధి చెందే విధంగా తోడ్పాటు అందించాలని నిర్ణయించుకోవటం జరిగిందన్నారు.తమ నిర్ణయానికి ప్రదాన కారణం కరోనా కష్టకాలమన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం సంవత్సరం పొడువునా అన్ని రోజుల్లో అందుబాటులో ఉంటుందని ఆసక్తి గల మహిళలందరూ ఈ కార్యక్రమము ద్వారా లబ్ధి పొందాలని వారు కోరారు. దీనితో పాటు మహిళలకోసం పేపర్ ప్లేట్స్, పేపర్ గ్లాస్, మగ్గం వర్క్ వంటి అనేక చేతివృత్తులను కుడా అందించనున్నట్లు తిలిపారు. ఆర్ధిక స్తోమతలేనివారికోసం బ్యాంక్స్ నుండి లోన్స్, ముద్రా లోన్స్ వంటి సౌకర్యాలను కుడా ఏర్పాటు చేయనున్నట్లు సిగురు రేణుక-రవికుమార్లు తెలిపారు.ఈ ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ప్రారంభోత్సవ కార్యక్రమం లో వివిధ కాలనీల నుండి సుమారు రెండు వందల మంది మహిళలు పాల్గొన్నారు. ఇంకా ఎవరైనా నేర్చుకోవాలని ఇష్టం వున్నవాళ్లు శిక్షణ పొందటం 15వ డివిజన్ బి.ఆర్.ఎస్. పార్టీ ఇంచార్జ సిగురు.రేణుక మాడం ఫోన్ : 9100033366 నెంబర్ లో సంప్రదించాలని కోరారు.

# మార్కెట్ వేలంపాట వద్ద ఘర్షణ.. యువకుడు మృతి

అమరావతి, మార్చి 18:మార్కెట్ వేలంపాట వద్ద జరిగిన ఘర్షణలో యువకుడు మృతిచెందిన ఘటన నంద్యాల జిల్లా చాగలమర్రిలో చోటుచేసుకుంది. చాగలమర్రి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఇవాళ అధికారులు మార్కెట్ వేలం పాటలు నిర్వహిస్తుండగా ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. ఇమామ్ అనే యువకుడిని దస్తగిరి అనే వ్యక్తి కత్తితో పొడవడంతో ఇమామ్ తీవ్ర రక్తస్రావమై మృతి చెందాడు.

ఆళ్లగడ్డ రూరల్ సీఐ హనుమంత నాయక్ ఎస్ఐ రమణయ్య సంఘటన స్థలాన్ని సందర్శించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు.

# గ్రేహౌండ్స్ ప్రత్యేక శిక్షణను ప్రారంభించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

భద్రాద్రికొత్తగూడెం, మార్చి 18 (నేటినిజం ప్రతినిధి) : జిల్లా పోలీస్ సిబ్బందికి వారం రోజులపాటు గ్రేహౌండ్స్ ప్రత్యేక శిక్షణను సోమవారం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రారంభించారు. ఈ శిక్షణను సుమారుగా 150 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది తీసుకొనున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ వారితో సమావేశమై పోలీస్ సిబ్బంది శారీరిక దారుఢ్యం కోసం, మానసికంగా బలంగా ఉండటానికి ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీస్ సిబ్బంది నిర్వహించాల్సిన బాధ్యతలు, మెలకువలను మెరుగుపరచుకోవడానికి కూడా ఈ శిక్షణ ఉపయోగకరంగా ఉంటుందని సూచించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు,చెక్ పోస్ట్ ల వద్ద విధులు, వాహనాల ముమ్మర తనిఖీ, ఇతర పోలీస్ సంబంధిత విధుల నిర్వహణ కొరకు ఈ ప్రత్యేక శిక్షణను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ శిక్షణకు ఎంపిక చేయబడిన వారిలో ఇండోర్, అవుట్ డోర్ తరగతులలో ప్రతిభ కనబరచిన వారికి రివార్డులను అందజేయడం జరుగుతుందని తెలిపారు. కావున ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సామర్థ్యాన్ని మెరుగుపరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయి మనోహర్, ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయ్ బాబు, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.




# వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు, రైతులు సమన్వయంతో పనిచేసినపుడు వ్యవసాయ రంగంలో అద్భుత ఫలితాలు సాధించవచ్చు -కలెక్టర్ సిక్తా పట్నాయక్



హన్మకొండ, మార్చి 18: (నేటినిజం ప్రతినిధి) హనుమకొండ జిల్లా ములుగు రోడ్డు సమీపంలోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో మధ్య తెలంగాణ మండల వ్యవసాయ పరిశోధన, విస్తరణ సలహా సంఘం రెండు రోజుల సమావేశాలను సోమవారం జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ వ్యవసాయ ఉత్పత్తులకు సంబంధించిన స్టాళ్లను ఏర్పాటు చేయగా కలెక్టర్ వాటిని పరిశీలించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశం లో ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ రైతులు ఒకరి నుంచి ఒకరు పంటల సాగు విధానంలో వారి వారి అనుభవాలను తెలుసుకుంటూ అనువైన పద్ధతులను అవలంబించడం వలన వ్యవసాయంలో గణనీయమైన ప్రగతిని సాధించవచ్చని పేర్కొన్నారు. మెరుగైన పద్ధతుల కోసం శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు పాటిస్తూ లాభసాటి వ్యవసాయం దిశగా రైతులు సాగాలన్నారు. రైతులకు ఉపయోగపడే విధంగా వివిధ పంటలలో విభిన్న రకాలను వృద్ధి చేస్తూ యాజమాన్య పద్ధతులను అవలంబించడం లో కృషి చేస్తున్న, వివిధ వ్యవసాయ సాంకేతికతలను రూపొందిస్తున్న వ్యవసాయ విశ్వవిద్యాలయ, మధ్య తెలంగాణ మండల వ్యవసాయ శాస్త్రవేత్తల కృషిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం సంతోష ంగా ఉందన్నారు. ఈ సమావేశంలో ఏడీఆర్ రావుల ఉమారెడ్డి 2022 -23 సీజన్లో పరిశోధన ఫలితాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. వాతావరణ పరిస్థితులు, పంటల సాగు విస్తీర్ణం, వివిధ పంటలలో చీడపీడల వలన కలిగిన నష్టము, వివిధ పంటలలో వృద్ధి చేసిన రకాలు, రాబోయే సీజన్లో విడుదల చేయబోయే రకాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధన సంచాలకులు డాక్టర్ పి. రఘురాం రెడ్డి, విస్తరణ సంచాలకులు డాక్టర్ బి. సుధారాణి జెడిఎ సుజాత, వరంగల్ జిల్లా వ్యవసాయ శాఖ జెడి ఉషా దయాల్, హనుమకొండ జిల్లా వ్యవసాయశాఖ జెడి రవీందర్ సింగ్, డిహెచ్ఎస్ఓ శ్రీనివాస్, వరంగల్ వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ బలరాం, నాబార్డ్ ఏజీఎం చంద్రశేఖర్, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి. దిలీప్ కుమార్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ మాలతి, ఆర్ఈఏసి సభ్యులు రాణాప్రతాప్,తదితరులతో పాటు మధ్య తెలంగాణలోని 11 జిల్లాల వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# ఎన్జీఆర్ఐలో ఇంటిగ్రేటెడ్ స్కిల్ డెవలప్ మెంట్ శిక్షణ తరగతులు

హైదరాబాద్, మార్చి 18: సీఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా ఇంటిగ్రేటెడ్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలను ఎన్జీఆర్ఐ నిర్వహిస్తోంది. అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెషన్‌లో భాగంగా నిర్వహించిన ప్రత్యేక సదస్సుల్లో అనలైటికల్ జియో కెమిస్ట్రీపై విద్యార్థులు, స్కాలర్లకు అవగాహన కల్పించారు. పదిరోజుల సెషన్‌లో భాగంగా విద్యార్థులకు పలు అంశా లపై శిక్షణనిచ్చారు. కాగా పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ తరహా కార్యక్రమాలకు ఏర్పాట్లు చేస్తున్నట్లుగా ఎన్జీఆర్ఐ వర్గాలు వెల్లడించాయి.

# 27 నుంచి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించనున్న సిఎం జగన్

**-మేమంతా సిద్ధం పేరుతో ఇడుపులపాయ నుంచి ఇచ్ఛాపురం వరకు బస్సు యాత్రా**

అమరావతి మార్చ్ 18 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ఆంధ్రప్రదేశ్‌లో మరోసారి అధికారం చేజిక్కించుకునే దిశగా అధికార వైఎస్సార్ పార్టీ అడుగులు వేస్తోంది. ఇప్పటికే సిద్ధం పేరుతో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్న ఆ పార్టీ అధినేత, ఏపీ సీఎం వైఎస్ జగన్ బస్సు యాత్ర చేపట్టాలని నిర్ణయించినట్లు సమాచారం. దీంతో ఈ నెల 27 నుంచి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించాలని జగన్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మేమంతా సిద్ధం పేరుతో ఇడుపులపాయ నుంచి ఇచ్ఛాపురం వరకు 20 రోజుల పాటు బస్సు యాత్ర కొనసాగేలా ఏర్పాట్లు చేసినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఏపీలోని అన్ని పార్లమెంట్ నియోజకవర్గాలు కవరయ్యేలా ఈ యాత్ర కొనసాగనుంది. ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో ప్రతి రోజూ భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. మొత్తం 21 బహిరంగ సభలు నిర్వహించాలని వైఎస్సార్‌సీపీ నిర్ణయించినట్లు సమాచారం.ఏపీలోని 175 అసెంబ్లీ, 25 లోక్‌సభ స్థానాలకు ఒకే విడతలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించిన సంగతి తెలిసిందే.

# మోదీ ఓ అసమర్థ నేత

**-ఈవీఎంలు, ఈడీ, సీబీఐ, ఐటీ లేకుండా ఎన్నికల్లో నెగ్గడం ఆయన తరం కాదు**

**-కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మరోసారి తీవ్ర విమర్శలు**

ముంబై మార్చ్ 18 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);కేంద్రంలోని అధికార బీజేపీ, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మరోసారి తీవ్ర విమర్శలు చేశారు. మోదీ ఓ అసమర్థ నేత అని, ఈవీఎంలు, ఈడీ, సీబీఐ, ఐటీ లేకుండా లోక్‌సభ ఎన్నికల్లో నెగ్గడం ఆయన తరం కాదని వ్యాఖ్యానించారు. భారత్ జోడో న్యాయ్ యాత్ర ముగింపు సందర్భంగా ముంబైలో జరిగిన బహిరంగ ర్యాలీలో రాహుల్ ప్రసంగించారు.తాము ఓ శక్తితో పోరాడుతున్నామని అన్నారు. ఈవీఎం, దర్యాప్తు సంస్థలు ఈడీ, సీబీఐ, ఆదాయపన్ను శాఖలను అడ్డం పెట్టుకొని విపక్షాలను మోదీ ప్రభుత్వం టార్గెట్ చేస్తోందని ఆరోపించారు. మహారాష్ట్రకు చెందిన ఓ సీనియర్ నేత కూడా కేంద్ర దర్యాప్తు సంస్థల నుంచి తప్పించుకోవడానికి పార్టీ మారారని అన్నారు. తాను పేర్లు చెప్పదలుచుకోలేదని మహారాష్ట్రకు చెందిన ఓ సీనియర్ నాయకుడు కాంగ్రెస్‌ను విడిచిపెట్టారని అన్నారు.ఆయన ఏడుస్తూ తన తల్లి సోనియా గాంధీకి ఫోన్ చేసినట్లు చెప్పారు. 'సోనియాజీ.. ఆ శక్తితో పోరాడే శక్తి నాకు లేదు. నేను జైలుకు వెళ్లాలనుకోవడం లేదు. ఇలా మాట్లాడుతున్నందుకు సిగ్గుగా అనిపిస్తోంది' అని ఆయన కన్నీటి పర్యంతమయ్యారని రాహుల్ వివరించారు. ఇలా వారు (బీజేపీ) వేలాది మందిని బెదిరించారంటూ రాహుల్ ఆరోపించారు. కాగా, గత నెలలో బీజేపీలో చేరిన మహారాష్ట్ర మాజీ సీఎం అశోక్ చవాన్ ను ఉద్దేశించి రాహుల్ గాంధీ ఈ వ్యాఖ్యలు చేశారు.

# నంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్న వాహనాల నియంత్రణకు ప్రత్యేక డ్రైవ్

- నగరంలోని పలు ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేస్తున్న ట్రాఫిక్ పోలీసులు
- నెంబరు ప్లేట్ లేకుండా తిరుగుతున్న 50 వాహనాలకు జరిమానా
- నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం
- ట్రాఫిక్ సిఐ మోహన్ బాబు



ఖమ్మం, మార్చి 18:(నేటినిజం ప్రతినిధి): లైసెన్స్, నంబర్ ప్లేట్ లేకుండా వాహనం నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని ట్రాఫిక్ సిఐ మోహన్ బాబు తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు నేరాల నియంత్రణతో పాటు రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు బాధితులను వెంటనే గుర్తించడం, లైసెన్సు లేకుండా వాహనాలను రోడ్లపై తిరగకుండా చేసేందుకు ఖమ్మం ట్రాఫిక్ పోలీసులు గురువారం నుంచి ప్రత్యేక డ్రైవ్‌కు శ్రీకారం చుట్టారు. నగర పరిధిలో లైసెన్సు, నంబర్ ప్లేట్, నంబర్ సక్రమంగా లేని, నంబర్ ట్యాంపర్డ్ కలిగిన, నంబర్ తుడిపివేసిన వాహనాలను గుర్తించేందుకు ట్రాఫిక్ పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు. నిబంధనలు విరుద్ధంగా నడుపుతున్న 50 వాహనాలను గుర్తించి సీజ్ చేసి, జరిమానా విధించారు. వాహన యజమానితోనే నంబర్ సరి చేయించి కౌన్సిలింగ్ ఇచ్చి పంపించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మోహన్ బాబు మాట్లాడుతూ...నగర పరిధిలో ప్రధాన కూడళ్లతో పాటు ప్రధాన రహదారులపై నిరంతరం స్పెషల్ డ్రైవ్ కొనసాగుతుందని తెలిపారు. ప్రస్తుతం ద్విచక్ర వాహనాలను తనిఖీ చేస్తుండగా రెండో ప్రాధాన్యత కింద నాలుగు చక్రాల వాహనాలను తనిఖీ చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా హెల్మెంట్ లేకుండా వాహనాలు నడవడం, పరిమితికి మించి వాహనంపై వెళ్లడంతో జరిమానాలు విధిస్తున్నామని తెలిపారు. ప్రధానంగా వాహనదారులు జరిమానాల నుంచి తప్పించుకునేందుకు రిజిస్ట్రేషన్ అయి ఉన్నప్పటికీ కొంతమంది వాహనదారులు నంబర్ ప్లేట్‌ను తొలగించడం, ఉన్న నంబర్ ప్లేట్‌ను తిప్పివంచడం, నంబర్ తుడిపివేయడం చేస్తున్నారని, దీనిని అసరాగా తీసుకుని కొంత మంది దొంగతనాలకు పాల్పడినప్పుడు నంబర్ లేని వాహనాలను ఉపయోగిస్తున్నారని అన్నారు. దీంతో చోరీలకు పాల్పడిన వారిని గుర్తించడం సవాల్‌గా మారుతోందన్నారు. దీనికి తోడు రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు బాధితులను గుర్తించడం కూడా కష్టంగా మారుతోందన్నారు. నేరాలను నియంత్రించడం తో పాటు రోడ్డు ప్రమాదాలకు గురైన వారిని గుర్తించేందుకు ఇలాంటి ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నారు. మోటార్ వెహికిల్ నిబంధనల ప్రకారం వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, వాహనానికి సంబంధించిన పత్రాలతో పాటు నంబర్ ప్లేట్ ఉండాలని, తనిఖీల సమయంలో వాహనాలకు నంబర్ ప్లేట్ లేకుండా రోడ్లపై తిరుగుతున్నప్పుడు పట్టుబడితే ఐపిసి సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా వింతశబ్దాలతో తోటి వాహనదారులను భయపెట్టేలా సైలెన్సర్లను అమరుస్తున్న ఆకతాయిలు వెంటనే వాటిని తొలగించాలని లేకుంటే చర్యలు తప్పవని వాహనాలు సీజ్ చేస్తామని తెలిపారు. కార్యక్రమం లో ఎస్సై రవి, వెంకన్న, సాగర్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# తప్పును అంగీకరించిన బిగ్ బాస్ ఓటీటీ విన్నర్ ఎల్విష్ యాదవ్

న్యూఢిల్లీ మార్చ్ 18 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: బిగ్ బాస్ ఓటీటీ విన్నర్ ఎల్విష్ యాదవ్ తన తప్పును అంగీకరించాడు. రేవ్ పార్టీలకు పాములతో పాటు పాము విషాన్ని ఆర్గనైజ్ చేసినట్లు ఒప్పుకున్నాడు. పాము విషం దొరికిన కేసులో యూట్యూబర్ ఎల్విష్ యాదవ్‌ను ఆదివారం అరెస్టు చేసిన విషయం తెలిసిందే. గత ఏడాది పాము విషం సరఫరా చేస్తూ దొరికిన వారితోనూ తనకు సంబంధాలు ఉన్నట్లు యాదవ్ అంగీకరించాడు. 26 ఏళ్ల ఎల్విష్ తొలుత స్నేక్ వినోమ్ కేసులో తనకు పాత్ర లేదని చెప్పాడు. కానీ వేర్వేరు రేవ్ పార్టీలకు పాము విషాన్ని సరఫరా చేసినట్లు అతను ఒప్పుకున్నాడు. ఇతర సరఫరాదారులతోనూ టచ్‌లో ఉన్నట్లు చెప్పాడు. 14 రోజుల జుడిషియల్ కస్టడీలోకి అతన్ని తీసుకున్నారు. యాదవ్‌పై వైల్డ్‌లైఫ్ యాక్ట్ కింద కేసు బుక్ చేశారు. నార్కోటిక్ డ్రగ్స్, సైకోట్రాఫిక్ పదార్థాలు కలిగి ఉన్న కేసులో అతన్ని విచారిస్తున్నారు. సెక్షన్ 29 కింద అతనికి కఠిన శిక్ష విధించనున్నారు. ఈ కేసులో బెయిల్ దొరకడం కష్టమే. వీడియో షూట్స్ కోసం ఎల్విష్ యాదవ్.. తన వద్ద ఉన్న పాములను వాడేవాడు. బాలీవుడ్ గాయకుడు ఫజిల్‌పురియా తన పార్టీలకు పాములను ఆర్గనైజ్ చేసేవాడని గతంలో ఎల్విష్‌యాదవ్ తెలిపాడు. ఇటీవల నోయిడాలోని జరిగిన ఓ రేవ్ పార్టీలో పోలీసులు అయిదుగుర్ని అరెస్టు చేశారు. దాంట్లో నలుగురు పాములు ఆడించేవాళ్లు ఉన్నారు. 9 పాములతో పాటు స్నేక్ విషాన్ని కూడా సీజ్ చేశారు. ఓ ఎన్జీవో ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా వాళ్లను పట్టుకున్నారు.

# మోదీ పంజరాల్లో ఇటు జగన్‌ను.. అటు బాబు .. రింగ్ మాస్టర్ మోదీ

అమరావతి మార్చ్ 18 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);కాంగ్రెస్ పార్టీపై ప్రధాని నరేంద్ర మోదీ చేసిన కామెంట్స్‌పై ఆ పార్టీ రాష్ట్ర చీఫ్ వైఎస్ షర్మిల స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. అటు జగన్‌ను.. ఇటు బాబును రెండు పంజరాల్లో పెట్టుకుని ఆడిస్తున్న రింగ్ మాస్టర్ బీజేపీ అంటూ సెటైర్లు వేశారురు. పదేళ్ల రాష్ట్ర వినాశనంలో ముఖ్య పాత్ర పోషించి, ఇప్పుడు తన మీద దాడులు చేస్తున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్, వైసీపీ ఒకటే అనడం అసంబద్ధం అని విమర్శించారు. 'ఐదేళ్లుగా జగన్‌తో అంటకాగుతూ.. వాళ్ళ అరాచకాలను అడ్డుకోకుండా.. వారికి అడ్డగోలు సహాయ సహకారాలు అందిస్తూ, ఇంకా నాశనం చేసుకోండి, ఇంకా అప్పుతెచ్చుకోండి అంటూ.. తెరచాటు స్నేహం నడిపింది ఎవరో, దత్తపుత్రుడు అన్నది ఎవరినో.' అంటూ తనదైన శైలిలో షర్మిల ఘాటైన వ్యాఖ్యలు చేశారు. బీజేపీ తీసుకువచ్చిన ప్రతి బిల్లుకు పార్లమెంటులో సిగ్గువిడిచి సపోర్ట్ చేసింది జగన్ రెడ్డి సర్కారుని విమర్శించారు. మోడీ మిత్రులు అదానీ, అంబానీలకు రాష్ట్రంలో ఆస్తులు కట్టపెట్టి, వారికీ రాజ్య సభ సీట్లు ఇచ్చింది జగన్ సర్కార్ అని విమర్శించారు. ఇది వీరి స్నేహం, విడదీయరాని బంధం అని వ్యాఖ్యానించారు. హామీలు ఇచ్చింది కాంగ్రెస్, వాటిని తుంగలో తొక్కింది బీజేపీ, టీడీపీ, వైసీపీ అని అన్నారు. ఇప్పుడు ఆ అసమర్థత, మోసాలను కప్పిపెట్టాలని కాంగ్రెస్ మీద పసలేని దాడులు చేస్తున్నారని ప్రధాని మోదీ కామెంట్స్‌కు కౌంటర్ ఇచ్చారు షర్మిల. కాంగ్రెస్‌ను చూసి బెదిరిపోతున్నారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తొలి సంతకం ప్రత్యేక హోదాపైనే పెడతామన్న వాగ్దానం బీజేపీ నేతలకు వణుకు తెప్పిస్తోందని షర్మిల విమర్శించారు.

# చేవెళ్ల ఎంపీ సీటు రూ. 100 కోట్లకు బేరం..!

# రంజిత్ రెడ్డిపై మండిపడ్డ పటోళ్ల కార్తీక్ రెడ్డి

హైదరాబాద్, మార్చి 18: చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డిపై బీఆర్ఎస్ నాయకుడు పటోళ్ల కార్తీక్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రంజిత్ రెడ్డి తన స్వార్థం కోసం కన్నతల్లి లాంటి బీఆర్ఎస్ పార్టీని వీడి.. కాంగ్రెస్‌లో చేరారని ధ్వజమెత్తారు. చేవెళ్ల ఎంపీ సీటును కాంగ్రెస్ పార్టీ రూ. 100 కోట్లకు అమ్ముకుందని స్థానిక కాంగ్రెస్ నాయకులు మాట్లాడుకుంటున్నట్లు తెలిసిందని కార్తీక్ రెడ్డి తెలిపారు. తెలంగాణ భవన్‌లో పటోళ్ల కార్తీక్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.

రాజకీయాల్లో అవకాశాలు, అవసరాల కోసం పార్టీలు మారుతుంటారు. ఇవాళ దేశ రాజకీయాల్లో ఉన్న 90 శాతం మంది నాయకులు పార్టీలు మారుతున్న వారే. ఇది సర్వ సాధారణం. మోసం, దగా, నయవంచన, వెన్నుపోటు పొడిచే వారి గురించి ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చేవెళ్ల నుంచి లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తున్న రంజిత్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీకి మోసం చేశారు. ఇదంతా ఆయన గురించే. ఐదేండ్ల కిందట మా ప్రాంతానికే కాదు.. రాష్ట్రానికి ఆయన ఎవరో తెలియని వ్యక్తి. ఆయన కరీంనగర్ వ్యక్తి అయినప్పటికీ.. పార్టీకి అండగా ఉన్నాడని చెప్పి, కేసీఆర్ చేవెళ్లలో అవకాశం ఇచ్చారు. కేసీఆర్ ఆదేశాల మేరకు రంజిత్ రెడ్డిని ఎంపీగా గెలిపించాం. మా ప్రాంతం వ్యక్తి కాకపోయినా కూడా మా ప్రాంతం ఆయనను గౌరవించింది. నాయకత్వం కూడా గౌరవించింది అని కార్తీక్ రెడ్డి తెలిపారు. రంజిత్ రెడ్డిని ఒక నాయకుడిగా తీర్చిదిద్దింది కేసీఆర్ అని కార్తీక్ రెడ్డి స్పష్టం చేశారు. రంజిత్ రెడ్డి తన కెరీర్ గ్రోత్‌లో కేసీఆర్ పాత్ర ఉందని పలుమార్లు చెప్పారు. తెలంగాణ ప్రాంతానికి ఒక పౌల్ట్రీ అసోసియేషన్ ఉండాలని, దానికి రూపకల్పన చేసింది కూడా కేసీఆరే. ఆ అసోసియేషన్‌కు రంజిత్ రెడ్డిని ప్రెసిడెంట్‌ను చేసింది కూడా కేసీఆరే. కష్టాల్లో ఉన్నప్పుడు పార్టీకి అండగా ఉండాల్సింది పోయి పార్టీని వీడడం ఎంత వరకు సమంజసం. అవకాశాలు, స్వార్థాల కోసం ఈ నయవంచన అవసరమా..? అని పటోళ్ల కార్తీక్ రెడ్డి ప్రశ్నించారు. చేవెళ్ల పార్లమెంట్ సీటును కాంగ్రెస్ పార్టీ రూ. 100 కోట్లకు అమ్మేసిందని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మాట్లాడుకుంటున్నారు. జెండాలు మోసి పార్టీని నిలబెట్టిన వారికి ఫలితం లేకుండా పోతుందని స్థానిక నాయకత్వం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డబ్బు మూటలతో పార్టీ టికెట్లు, కార్యకర్తలను మీ వెంట తిప్పుకోవచ్చు. డబ్బు మూటలతో ప్రజలను కొనలేరు, ఓట్లను కొనలేరు. చేవెళ్ల ప్రాంత ప్రజలు మిమ్మల్ని తప్పకుండా ఓడగొడుతారని రంజిత్ రెడ్డిపై పటోళ్ల కార్తీక్ రెడ్డి నిప్పులు చెరిగారు.

# సర్టిఫికెట్లపై జగన్ ఫోటో.. ఏపీ ప్రభుత్వం సంచలన నిర్ణయం

అమరావతి, మార్చి 18:ఈసీ ఆదేశాల మేరకు ఏపీ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. గ్రామ, వార్డు సచివాలయాలు, మీ సేవా కేంద్రాల్లో వివిధ సర్టిఫికెట్ల జారీని నిలిపివేయాలని అధికారులను ఆదేశించారు. ఆయా సర్టిఫికెట్లపై సీఎం జగన్ ఫోటో ఉండటంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. జగన్ ఫోటో లేకుండా కొత్త స్టేషనరీ వచ్చే వరకు సర్టిఫికెట్లు జారీ చేయవద్దని స్పష్టం చేశారు. ఎన్నికల కోడ్ కారణంగా కలెక్టరేట్లతో ప్రతి సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమం కూడా రద్దయింది.

# జితేందర్‌రెడ్డి, రంజిత్‌రెడ్డి కంపెనీల బాగోతం బయటపెడుతాం

- బీజేపీ నేత, మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందర్‌రావు

మెదక్ మార్చ్ 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ) జితేందర్‌రెడ్డి, రంజిత్‌రెడ్డి కంపెనీల బాగోతం బయటపెడుతామని బీజేపీ నేత, మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందర్‌రావు అన్నారు. ఆయన సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్రంలో రాజకీయాలతో పాటు ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన జితేందర్‌రెడ్డి, రంజిత్‌రెడ్డిలపై కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయని.. సమీకరణల మేరకు నేతలు పార్టీలు మారుతున్నారన్న ఆయన.. జితేందర్‌రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ మారిన ఆయనకు సిద్ధాంతం గురించి మాట్లాడే అర్హత జితేందర్‌రెడ్డికి ఉందా? అంటూ ప్రశ్నించారు. కుమారుడికి సీటిస్తే సిద్ధాంతం ఉంటుంది.. సీటు ఇవ్వకపోతే ఉండదా.. అంటూ మండిపడ్డారు. త్వరలోనే జితేందర్ రెడ్డి, ఎంపి రంజిత్ రెడ్డి బాగోతాలను బయటపెడతామన్నారు. ప్రజా శ్రేయస్సు కోసం పార్టీలు మారామని చెప్పడంలో వాస్తవం లేదని.. ఆర్థిక లబ్ధి కోసమే పార్టీలు మారారని విమర్శించారు. జితేందర్‌రెడ్డికి ఎంపీ సీటు ఇవ్వకపోతే సిద్ధాంతం లేదా అంటూ నిలదీశారు. మునుగోడు ఎన్నికల సమయంలో తననెవరూ కొనలేరన్న జితేందర్‌రెడ్డి ఎంతకు అమ్ముడుపోయారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఏ లబ్ధి కోసం రంజిత్‌రెడ్డి కాంగ్రెస్‌లోకి వెళ్లారో చెప్పాలన్నారు. రెండు కంపెనీలు, అక్రమ నిర్మాణాలపై విచారణ జరగాలని.. అక్రమ నిర్మాణాలపై న్యాయపోరాటం చేస్తామన్నారు. త్వరలో ఐటీ, ఈడీ అధికారులను సంప్రదిస్తామని స్పష్టం చేశారు

# పిఠాపురంలో పవన్ జోష్ - వచ్చే వారం జనసేనాని పర్యటన

అమరావతి, మార్చి 18:ఈ ఎన్నికల్లో పిఠాపురం అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేస్తానని ప్రకటించిన జనసేన అధినేత పవన్ కల్యాణ్.. తొలిసారిగా పిఠాపురం పర్యటనకు సర్వసన్నద్ధం అవుతున్నారు.. వచ్చే వారం పిఠాపురంలో పవన్ పర్యటిస్తారని జనసేన శ్రేణులు చెబుతున్నాయి.. నియోజకవర్గానికి చెందిన మూడు మండలాలు, రెండు మున్సిపాలిటీలకు చెందిన పార్టీ నేతలు, ముఖ్య కార్యకర్తలతో సమావేశం కానున్నారు.. పోటీ చేస్తానని ప్రకటించిన తర్వాత తొలిసారి నియోజకవర్గానికి పవన్ కల్యాణ్ వస్తుండడంతో అంతా ఆసక్తికరంగా మారింది.

పార్టీ క్యాడర్ తో ప్రత్యేక భేటీ..

ఇక, పవన్ కల్యాణ్ పిఠాపురం పర్యటనలో ఇతర పార్టీలకు చెందిన నేతలు, కార్యకర్తలతో పెద్దసంఖ్యలో జనసేన పార్టీలో చేరతారని పార్టీ వర్గాలు తెలిపాయి? సమావేశంలో కేవలం నియోజకవర్గానికి చెందిన పార్టీ క్యాడర్ తో ప్రత్యేకంగా ముచ్చటించనున్నారు.. నియోజకవర్గంలో ఉన్న సమస్యలు, పెండింగ్ లోని పనులుపై పవన్ కళ్యాణ్ దృష్టి సారించనున్నారు. వాటిపై ప్రత్యేకంగా చర్చిస్తారని భావిస్తున్నారు?ఇక, గ్రామాల వారీగా ప్రచారంపై దృష్టి పెట్టాలని స్థానిక నాయకత్వానికి ఇప్పటికే సూచనలు వచ్చాయట.. ఆ తర్వాత పర్యటనలో కూటమిలోని మూడు పార్టీలు (జనసేన, టీడీపీ, బీజేపీ)నేతలు, కార్యకర్తలతో ప్రత్యేకంగా భేటీ కానున్నారు. కాగా పవన్ కల్యాణ్ గెలుపు బాధ్యతలను ఇక్కడి నంచి టిక్కెట్ ఆశించిన వర్మకు చంద్రబాబు నాయుడు అప్పగించారు..

# మీలో ఈ లక్షణాలుంటే అస్సలు నిర్లక్ష్యం చేయకండి.. వెంటనే థైరాయిడ్ పరీక్షలు చేయించుకోండి..

హైదరాబాద్, మార్చి 18: వృద్ధాప్యానికి చేరువవుతున్నా కొద్ది కొందరిలో థైరాయిడ్ హార్మోన్ మోతాదుల్లో హెచ్చుతగ్గులు కనిపిస్తుంటాయి. థైరాయిడ్ లెవల్స్ తగ్గడమే ఎక్కువగా జరుగుతుంది. థైరాయిడ్ లెవల్స్ తగ్గడాన్నే హైపో థైరాయిడిజమ్ అంటారు. పరీక్షలు చేయించుకోకపోతే ఈ హైపో థైరాయిడిజమ్ ఉన్నట్టు కూడా తెలియదు. లక్షణాలు స్పష్టంగా లేకపోవటం, ఇతరత్రా జబ్బుల లక్షణాల మాదిరిగా కనిపించటమే అందుకు ప్రధాన కారణం.

అయితే, థైరాయిడ్ హార్మోన్ తగినంతగా లేకపోతే అవయవాల పనితీరు నెమ్మదిస్తుంది. జ్ఞాపకశక్తి, విషయ గ్రహణ సామర్థ్యం కూడా తగ్గిపోవచ్చు. అధిక బరువు, మగత, పొడి చర్మం, మలబద్ధకం లాంటి సమస్యలు తలెత్తుతాయి. వీటిని చాలావరకు వృద్ధాప్య సంబంధ మార్పులుగా భావిస్తుంటారు. కానీ వీటిని ఏ మాత్రం నిర్లక్ష్యం చేయొద్దు. వృద్ధాప్యంలో వచ్చే హైపో థైరాయిడిజం లక్షణాల గురించి అవగాహన పెంచుకుని, అనుమానం వస్తే తక్షణమే పరీక్షలు చేయించుకోవడం ఉత్తమం.

చాలా సందర్భాల్లో వృద్ధుల్లో ఇదొక్కటే హైపో థైరాయిడిజమ్ లక్షణం కావొచ్చు. ఎందుకంటే థైరాయిడ్ హార్మోన్లు పడిపోయినప్పుడు శరీరం కొలెస్ట్రాల్‌ను విడగొట్టలేదు. చెడ్డ కొలెస్ట్రాల్‌ను తొలగించలేదు. దాంతో రక్తంలో కొలెస్ట్రాల్ లెవల్స్ పెరిగిపోతాయి.

హైపో థైరాయిడిజమ్ వల్ల రక్తం పరిమాణం తగ్గుతుంది. గుండె కండర సంకోచాలు బలహీనమవుతాయి. గుండె వేగం నెమ్మదిస్తుంది. ఇవన్నీ గుండె వైఫల్యానికి దారితీసేవే. గుండె పంపింగ్ సామర్థ్యం తగ్గితే నిస్సత్తువ ఆవహిస్తుంది. నెమ్మదిగా నడుస్తుంటారు. సమస్య మరింత తీవ్రమైతే ఊపిరితిత్తుల్లో, కాళ్లలో నీరు చేరుతుంది. ఇది ఆయాసం, కాళ్ల వాపులకు దారితీస్తుంది.

థైరాయిడ్ హార్మోన్లు తగ్గితే పేగుల కదలికలు నెమ్మదిస్తాయి. దాంతో తీసుకున్న ఆహారం జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. జీర్ణమైన ఆహారం విసర్జితమవడం కూడా ఆలస్యంగానే జరుగుతుంది. ఫలితంగా మలబద్ధకం సమస్య తలెత్తుతుంది.

# ఫ్లయింగ్ బృందాల వాహనాలను జెండా ఊపి ప్రారంభించిన జిల్లా ఎన్నికల అధికారి



ఖమ్మం, మార్చి 18:(నేటినిజం ప్రతినిధి): స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణలో భాగంగా క్షేత్ర స్థాయిలో నిఘా కొరకు ఏర్పాటు చేసిన ఫ్లయింగ్ బృందాల వాహనాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి.గౌతమ్ నూతన కలెక్టరేట్ వద్ద జెండా ఊపి ప్రారంభించారు.

ఇట్టి ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ఖమ్మం నియోజకవర్గంలో 3, పాలేరు నియోజవర్గంలో 3, వైరా, సత్తుపల్లి, మధిర నియోజకవర్గాల్లో రెండు చొప్పున విధులు నిర్వర్తిస్తాయని కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.సత్యప్రసాద్, సిపిఓ శ్రీనివాస్, ఖమ్మం ఎంవిఐ వెంకటరమణ, అదనపు పౌరసంబంధాల అధికారి వి. శ్రీనివాసరావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రక్షా మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ అమెరికా రక్షణ మంత్రి శ్రీ లాయిడ్ ఆస్టిన్‌తో టెలిఫోనిక్ సంభాషణ

న్యూఢిల్లీ, మార్చి 18:రక్షా మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ మార్చి 18, 2024న యూ డిఫెన్స్ సెక్రటరీ మిస్టర్ లాయిడ్ ఆస్టిన్‌తో టెలిఫోనిక్ సంభాషణ నిర్వహించారు. మంత్రులిద్దరూ ద్వైపాక్షిక, ప్రాంతీయ భద్రత మరియు రక్షణ సహకార సమస్యలపై క్లుప్తంగా చర్చించారు. ఫిబ్రవరి 2024లో న్యూఢిల్లీలో జరిగిన సమ్మిట్ మరియు భారతదేశంలో మార్చి 18, 2024న ప్రారంభమైన ద్వైపాక్షిక ట్రై-సర్వీస్ వ్యాయామం 'టైగర్ ట్రయంఫ్' వంటి ఇటీవలి ద్వైపాక్షిక కార్యక్రమాలను వారు సమీక్షించారు.

హిందూ మహాసముద్ర ప్రాంతంలో పైరసీ వ్యతిరేక కార్యకలాపాలను నిర్వహించడంలో భారత నౌకాదళం పోషిస్తున్న ముఖ్యమైన పాత్రను అమెరికా రక్షణ మంత్రి ప్రశంసించారు. గత ఏడాది ముగిసిన భారత్-అమెరికా రక్షణ సహకార రోడ్‌మ్యాప్‌ను అమలు చేసే మార్గాలు మరియు మార్గాలపై ఇద్దరు మంత్రులు చర్చించారు. భారత షిప్‌యార్డ్‌లలో యూ నౌకాదళ నౌకల మరమ్మత్తు వంటి ఇతర రక్షణ పారిశ్రామిక సహకార అంశాలు కూడా క్లుప్తంగా చర్చించబడ్డాయి. మంత్రులిద్దరూ చివరిసారిగా నవంబర్ 2023లో భారతదేశం-అమెరికా మంత్రుల 2+2 సంభాషణ సందర్భంగా న్యూఢిల్లీలో కలుసుకున్నారు.

# బర్త్ సర్టిఫికెట్ లేకపోతే అన్నీ బంద్ !

అమరావతి, మార్చి 18:2023 అక్టోబరు 1 తర్వాత పుట్టిన వారికి బర్త్ సర్టిఫికెట్ తప్పనిసరి చేసింది. ఈ నేపథ్యంలో సీఎస్ జవహర్ రెడ్డి కలెక్టర్లతో సమీక్షించి కీలక ఉత్తర్వులు జారీ చేశారు. 'పుట్టిన తేదీ, ప్రదేశాన్ని రుజువు చేసే పత్రం ఇదొక్కటే.. పాఠశాల అడ్మిషన్లు, ఉద్యోగ నియామకాలు, పాస్‌పోర్ట్, ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, ఓటరు, వివాహ నమోదు వంటి అనేక ప్రయోజనాల కోసం ఈ సర్టిఫికెట్ తప్పనిసరిగా మారింది. దీంతో పుట్టిన 7 రోజుల్లోగా బర్త్ సర్టిఫికెట్ ఇవ్వాలని ఆదేశించారు.


ఆహ్వానం

కవిసంధ్య

కవిసంధ్య సాహితీ సాంస్కృతిక సంస్థ యానాం.
భాషా సాంస్కృతిక శాఖ - హైదరాబాద్ సంయుక్త నిర్వహణలో...
ప్రపంచ కవితా దినోత్సవం - 2024

కవిసంధ్య, డా॥ భట్టిప్రోలు దుర్గాలక్ష్మీ ప్రసన్న
కవితల పోటీ బహుమతుల ప్రదానం
కవిత్వంపై ప్రసంగం
కవిసంధ్య పత్రిక, కవిత్వ గ్రంథావిష్కరణలు
కవిసమ్మేళనం

24 మార్చి, 2023, ఆదివారం, సా॥ 5:30 గం॥లకు
నంబూరి పరిపూర్ణ వేదిక
కాన్ఫరెన్స్ హాలు,
రవీంద్రభారతి, హైదరాబాద్.

దాట్ల దేవదానం రాజు, కన్వీనర్, కవితల పోటీ
శిఖామణి, అధ్యక్షులు, కవి సంధ్య

ముఖ్యఅతిథి : శ్రీ కె.శివారెడ్డి, సరస్వతీ సమ్మాన్ అవార్డుగ్రహీత
సభాధ్యక్షులు : కళారత్న డా॥శిఖామణి, కవిసంధ్య సంపాదకులు
గౌరవ అతిథి : శ్రీ వాడ్రేవు చినవీరభద్రుడు, ప్రముఖ కవి, విమర్శకుడు, విశ్రాంత ఐ.ఏ.ఎస్ అధికారి
సభా ప్రారంభకులు : డా. మామిడి హరికృష్ణ, డైరెక్టర్, భాషా సాంస్కృతిక శాఖ
ప్రత్యేక ప్రసంగం : శ్రీ కొప్పర్తి వెంకట రమణ మూర్తి, అంశం : కవిత్వం - పారదర్శకత
కవితల పోటీ నివేదిక : కళైమామణి దాట్ల దేవదానంరాజు, ప్రా.శ్రీ.తెలుగు విశ్వవిద్యాలయ కీర్తిపురస్కార గ్రహీత
న్యాయ నిర్ణేత స్పందన : శ్రీ యార్లగడ్డ రాఘవేంద్రరావు, ప్రముఖ కవి, పాత్రికేయులు
కవిసంధ్య 47 ఆవిష్కర్త : శ్రీమతి శీలాసుభద్రాదేవి, ప్రముఖ కవి, రచయిత్రి
ఆత్మీయ అతిథులు :
శ్రీ సుధామ, ప్రముఖ కవి, విమర్శకులు
శ్రీ డానియేల్ నెజర్స్, ప్రముఖ ఫ్రెంచి భాషా పరిశోధకులు, అనువాదకులు
శ్రీ బి.ఎస్.ఆర్.ఆంజనేయశర్మ (బహుమతుల ప్రదాత)
శ్రీ మధునాపంతుల సత్యనారాయణ మూర్తి, ఆంధ్రీ కుటీరం, పల్లిపాలెం.

కవిసమ్మేళనం..
నిర్వహణ : శ్రీ సి.ఎస్.రాంబాబు, ప్రముఖ కవి, రేడియో ప్రయోక్త
స్వాగతం: శ్రీ చల్లా రామఫణి, ప్రముఖ కవి

గ్రంథావిష్కరణలు :
అవధానుల మణిబాబు
నింగికి దూరంగా నేలకు దగ్గరగా
ఆవిష్కర్త : శ్రీ కొప్పర్తి
---
పొత్తూరి సీతారామరాజు,
ఖాళీ సీసాలో మనిషి
ఆవిష్కర్త : శ్రీ యార్లగడ్డ రాఘవేంద్రరావు

శ్రీనివాస్ వాసుదేవ్ :
జాతర
ఆవిష్కర్త : శ్రీ కె.శివారెడ్డి

నక్బ
గాజా సంఘీభావ కవిత్వం
సంకలన కర్త : శ్రీ నేలపూరి రత్నాజీ
ఆవిష్కర్త : డా॥ మామిడి హరికృష్ణ

కవిసంధ్య, డా॥ భట్టిప్రోలు దుర్గా లక్ష్మీ ప్రసన్న
స్మారక వచన కవితల పోటీ బహుమతి గ్రహీతలు - 2024
ప్రథమ బహుమతి : రూ. 3000/-
యుద్ధలిపి - ఆవాల శారద, విజయవాడ,
ద్వితీయ బహుమతి : రూ. 2000/-
ఒంటరిరేవు - చొక్కర తాతారావు, విశాఖపట్నం,
తృతీయ బహుమతి : రూ.1000/-
దుఃఖ పాలం - నేలపూరి రత్నాజీ, చాగల్లు,
కన్సొలేషన్ బహుమతులు: ఒక్కొక్కటి రూ. 500/-
1. ఫొటో - దేశరాజు,హైదరాబాద్,
2. యుద్ధము- నేల, కుందుర్తి కవిత, సింగపూర్
3. ఇనప్పెట్టె - రాజేశ్వరరావు లేదాళ్ల, లక్కెట్టి పేట,
4. కాటికాపరి - లోగిశ లక్ష్మీనాయుడు, సింహాచలం,
5. చెమట పటిమ - కె. దాసుబాబు, శ్రీకాకుళం,
6. ఋతు నిష్క్రమణ - దాసరి మోహన్, హైదరాబాద్,
7. కొన్ని కన్నీళ్లు మిగిలే వున్నాయి - పొత్తూరి సీతారామరాజు, కాకినాడ,

# అల్ఫోర్స్ ఇ-టెక్నో విద్యార్థులకు బంగారు పథకాలు



కరీంనగర్, మార్చి18: (నేటినిజం ప్రతినిధి) కరీంనగర్ పట్టణంలోని కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో పాఠశాలకు చెందిన విద్యార్థులు అంతర్జాతీయ సైన్స్ ఒలంపియాడ్ లో పథకాలు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పథకాలు సాధించడం పట్ల సోమవారం ప్రత్యేక అభినందన సభ నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు సైన్స్ చాలా కీలకమని, వారికి పలు పోటీ పరీక్షలలో జయకేతనం ఎగురవేయడానికై ఉపకరిస్తుందని అన్నారు. సైన్స్ అనేక విషయాలను ఉన్నాయని, ఆ విషయాలను సులభంగా నేర్చుగోగల్గుతామని అభిప్రాయపడుతు ప్రతి ఒక్కరు సైన్స్ శాస్త్రాలలో తెలుపబడిన నిబంధనలను పాటించి ముందంజలో ఉండడమే కాకుండా ఘనవిజయాలను స్వంతం చేసుకోవాలని వారు ఆకాక్షించారు. పాఠశాల స్థాయిలో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన విద్యార్థులను వివిధ స్థాయిలలో మరియు సంస్థల వారు నిర్వహిస్తున్న పలు పోటీ పరిక్షలకు ఎంపికచేయడం జరుగుతుందని అభిప్రాయపడుతు ప్రతిఒక్కరు అన్ని విధాలుగా అంశాలను సాధన చేసి పట్టు సాధించి, ఆదర్శంగా ఉండాలని సూచించారు. ఈ క్రమంలో ప్రముఖ ప్రముఖ పోటీపరీక్షల సంస్థ అయిన సిల్వరోజోన్ ఫౌండేషన్ వారు నిర్వహించినటువంటి అంతర్జాతీయ సైన్స్ ఓలంపియాడ్ లో పాఠశాలకు చెందినటువంటి గడ్డం విహాన్ రెడ్డి, 3వ తరగతి, కె. అమ్వాన్ రెడ్డి, 5వ తరగతి, జి. అశ్రునయూ రెడ్డి, 5వ తరగతి, సిద్విక్ నార్ల, 6వ తరగతి, అమాన్ ఉల్లా భేగ్ మిర్జ, 6వ తరగతి, టి. అమిత్విక్రమ్, 7వ తరగతి, పి. అన్వూల్, 7వ తరగతి, పి. అభినవ్ సహస్ర, 8వ తరగతి, కె. తనీష్ రెడ్డి, 8వ తరగతి, బి. ఆధ్యారెడ్డి, 8వ తరగతి మొదలగువారు పథకాలు సాధించడం చాలా హర్షించదగ్గ విషయమని చెప్పారు. విజేతలకు పుష్పగుచ్చాలతో అందజేసి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# కలిసి కట్టుగా గెలుపే లక్ష్యంగా.. 'మల్కాజిగిరి'పై గులాబీ జెండా ఎగిరేలా కార్యాచరణ

హైదరాబాద్, మార్చి 18:మల్కాజిగిరి పార్లమెంట్ స్థానం గెలుపే లక్ష్యంగా ఆదివారం బోయిన్‌పల్లిలోని ఎమ్మెల్యే మల్లారెడ్డి నివాసంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సమావేశమయ్యారు. మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డితో పాటు ఎమ్మెల్యేలు మల్లారెడ్డి వివేకానంద్, మాధవరం కృష్ణారావు, బండారి లక్ష్మారెడ్డి, దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, మర్రి రాజశేఖర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, నవీన్‌కుమార్, దయానంద్ సమావేశంలో పాల్గొన్నారు.

రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు కలిసి కట్టుగా పనిచేయాలని నిర్ణయించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రేటర్ హైదరాబాద్‌లో జరిగిన అభివృద్ధిని చూసి నగర ప్రజలందరూ బీఆర్ఎస్ వైపే ఉండటంతో భారీ మెజార్టీతో రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించేందుకు ప్రజల మద్దతును కూడకట్టే విధంగా ప్రచారం చేయాలని సమావేశంలో తీర్మానించుకున్నారు. కాగా, అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రత్యేకంగా అభినందించారు.

**మల్కాజిగిరి బీఆర్ఎస్‌దే: అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి**

మల్కాజిగిరి పార్లమెంట్ స్థానాన్ని గెలిచేది బీఆర్ఎస్సేనని మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో జరిగిన సమావేశం అనంతరం విలేకరులతో మాట్లాడారు. గ్రేటర్ హైదరాబాద్ ప్రజలందరూ బీఆర్ఎస్ వైపే ఉన్నారని, ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఎమ్మెల్యేలు భారీ మెజార్టీతో గెలువడమే ఇందుకు నిదర్శనమన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఇదే తరహాలో గ్రేటర్ ప్రజలందరూ బీఆర్ఎస్‌కే మద్దతు ఇస్తారన్న పూర్తి నమ్మకం తనకు ఉందన్నారు. మాజీ మంత్రి కేటీఆర్ ఐటీ రంగంలో హైదరాబాద్‌కు ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చారని చెప్పారు.

ఐటీ రంగంతో పాటు అన్ని రంగాలు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి చెందాయన్నారు. మోసపూరిత హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కిందన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయలేని పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వ వనితీరుపై ప్రజలు ఆగ్రహంగా ఉన్నారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. తనకు మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థిగా అవకాశం కల్పించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావులకు కృతజ్ఞతలు తెలిపారు.

# వేములవాడ అర్బన్ వైస్ ఎంపీపీ స్థానం కాంగ్రెస్ కైవసం



రాజన్న సిరిసిల్ల, మార్చి 18:(నేటినిజం ప్రతినిధి): వేముల వాడ మండల పరిషత్‌కార్యాలయంలో వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్ సమక్షంలో వైస్ ఎంపిపి ఎన్నికనిర్వ హించారు. వేములవాడ అర్బన్ వైఎస్ ఎంపిపి ఆర్సీ రావు (బిఅర్ఎస్)రా జీనామాతో ఖాళీ అయిన వైస్ ఎంపీపీ పదవి భర్తీకి మెజారిటీ సభ్యుల ఆమోదంతో,వైస్ ఎంపిపిగా దేవరాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీంతో వేములవాడ అర్బన్ వైస్ ఎంపీపీ స్థానం కాంగ్రెస్ కైవసం చేసుకుంది.

# వేములవాడ అర్బన్ వైస్ ఎంపీపీకి ప్రభుత్వ ఆది శుభాకాంక్షలు



రాజన్న సిరిసిల్ల, మార్చి 18:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ అర్బన్ మండలం వైస్ ఎంపీపీగా వనపర్తి దేవరాజు ఏకగ్రీవంగా ఎన్నికైన అనంతరం అర్బన్ ఎంపిటిసిలతో, మండల కాంగ్రెస్ నాయకులతో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను మర్యాద పూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా వైస్ ఎంపీపీకి ప్రభుత్వ విప్ శుభాకాంక్షలు తెలిపారు.

# సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి



హైదరాబాద్, మార్చి 18:: ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం సీబీఎన్ కాలనీ, భూపేష్‌నగర్, కిందిబస్తీ, కుమ్మరి బస్తీ, మంగల్‌బస్తీ, కల్వర్లి లైన్, యాప్రాల్‌లలోని వివిధ కాలనీలలో నెలకొన్న సమస్యలను స్థానిక కార్పొరేటర్ మీనతో కలిసి పాదయాత్ర చేస్తూ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఒక్కొక్క కాలనీల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఈమేరకు సీబీఎన్ కాలనీలోని వాంబే గృహాలకు మంచినీటి కనెక్షన్లు ఇవ్వాలని, మురుగునీరు నిర్వాహణ, రోడ్డుకు అడ్డంగా ఏర్పాటుచేసిన విద్యుత్ వైర్లు సరిచేయాలని, ఎవరికివారికి విద్యుత్ మీటర్లను ఏర్పాటు చేయించాలరా విజ్ఞప్తి చేశారు.

బాక్స్‌డ్రైన్ నిర్మాణం చేపట్టాలని, కమ్యునిటీహాల్ నిర్మాణం ఏర్పాటు చేయించాలని కోరారు.

కిందిబస్తీ, కుమ్మరిబస్తీ, మంగలిబస్తీలలో సీసీ రోడ్డను వేయించాలని, డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలన్నారు. అలాగే కల్వరి లైన్ యాప్రాల్‌లో ముస్లింవ్స్ స్మశానవాటిక, మసీద్‌కు ప్రహరీ గోడను నిర్మించాలని ఎమ్మెల్యేను కోరారు. అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ప్రతి కాలనీలో మౌలిక వసతులు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తామని చెప్పారు.

# హరీష్ రావు విమర్శలు హాస్యాస్పదం: ఎస్ జెడ్ సయీద్

హైదరాబాద్, మార్చి 18(ఎక్స్‌ప్రెస్ న్యూస్ ); ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన అభిప్రాయాన్ని నెరవేర్చలేదని బిఆర్ఎస్ నాయకుడు,మాజీ మంత్రి హరీష్ రావు చేసిన ప్రకటన చిన్నపిల్లలు పేర్కొన్నట్లు హాస్యాస్పదంగా ఉందని ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ మైనారిటీస్ విభాగం జాతీయ కో-ఆర్డినేటర్ వా జి సయీద్ అన్నారు. ఆయన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల తర్వాత కూడా వాగ్దానాలు చేయడం వల్ల తెలంగాణ రాష్ట్రానికి నష్టం వాటిల్లుతోందని హరీష్‌రావు ప్రకటన చదవడం ఆశ్చర్యంగా ఉందని సయీద్ అన్నారు. ఆయన ఆర్థిక మంత్రిగా ఉండగా పదేళ్లు టీఆర్ఎస్ ఎలా పాలించిందో అర్థం కావడం లేదు. హరీశ్‌రావుకు ఏబీసీడీ ఆఫ్ ఫైనాన్స్ తెలియదని ఆరోపించారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ముఖ్యమంత్రి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించారు. ఇతర రాయితీల కోసం ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానించారు. ఈ సదుపాయాలన్నింటికీ బడ్జెట్‌లో ఆర్థిక కేటాయింపులు అవసరం. టీఆర్ఎస్ ప్రభుత్వం బడ్జెట్ పాస్ చేయకుండా పదేళ్లు పాలించిందా? అని సయీద్ ప్రశ్నించారు.ఆరు హామీల్లో మొదటి, చివరి హామీలేవీ నెరవేర్చలేదని, అంటే నాలుగు హామీలు నెరవేర్చారని హరీశ్ రావు స్వయంగా చెప్పారు. ఇంకా ముఖ్యమంత్రి విఫలమయ్యారని, 100 రోజుల గడువు కావాలని శ్వేతపత్రం డిమాండ్ చేస్తున్నారన్నారు. పదేళ్ల సుదీర్ఘ కాలంలో కేసీఆర్ ఎన్ని హామీలు నెరవేర్చారో, ప్రజలతో ఎన్ని సభలు నిర్వహించారో ప్రజల ముందుకు వచ్చి చెప్పాలన్నారు. తానా షా లాగా పరిపాలిస్తున్నాడు. ఆయన హయాంలో ఏ మంత్రిని కలవడానికి అనుమతించలేదు. ఆయన ముందు ఎవరూ నోరు విప్పలేదు.వంత్ రెడ్డి ప్రజలతో మమేకమవుతూనే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. పాతబస్తీలో మెట్రో రైలు ప్రారంభించడానికి టీఆర్ఎస్ పదేళ్లు ఆలస్యం చేసింది. ముస్లింలకు, గిరిజనులకు రిజర్వేషన్లు కల్పించేందుకు ఏం చేశారు.. హైదరాబాద్‌ను లండన్‌గా, కరీంనగర్‌ను న్యూయార్క్‌గా, ఆదిలాబాద్‌ను కాశ్మీర్‌గా మారుస్తామని కేసీఆర్ ప్రకటించారు. అలాంటి ప్రకటనలు ఏమయ్యాయని, తనకు తెలియకుండానే ఇలాంటి వాగ్దానాలు చేశారన్నారు. హరీష్ రావుకు తన ప్రభుత్వ హామీలు, క్లెయిమ్‌ల వివరాలను, వాటి అమలును ప్రజల ముందుకు తీసుకెళ్లే దమ్ము ఉందా.. అని సవాల్ విసిరారు.

# రైలు ఢీ కొని గుర్తుతెలియని వ్యక్తి మృతి

హైదరాబాద్, మార్చి 18: రైలు పట్టాల మధ్య నుంచి నడుచుకుంటూ వెళ్తున్న ఓ గుర్తు తెలియని వ్యక్తిని రైలు ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన సికింద్రాబాద్ రైల్వే పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అల్వాల్- బొల్లారం బజార్ రైల్వే స్టేషన్ల మధ్యన సోమవారం ఉదయం గుర్తు తెలియని వ్యక్తి పట్టాల మధ్య నుంచి నడుచుకు ంటూ వెళ్తుండగా రైలు ఢీ కొట్టడడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ మార్చూరీకి తరలించారు. మృతుడి వయసు సుమారు 30-35 సంవత్సరాలు ఉంటాయని పోలీసులు వెల్లడించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# కాంగ్రెస్ పార్టీలో సెస్ డైరెక్టర్ నామాల ఉమా-లక్ష్మీరాజం చేరిక

## -ఆహ్వానించిన ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల, మార్చి 18:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ




నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో చేరికల జోరు కొనసాగుతుంది. సోమవారం వేములవాడ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్, వేములవాడ పట్టణ సెస్ డైరెక్టర్ నామాల ఉమా లక్ష్మీరాజం దంపతులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ప్రభుత్వం విప్ ఆది శ్రీనివాస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరారం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అందిస్తున్న సంక్షేమ పథకాలు నచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల కోసం ఆరు గ్యారెంటీలు, అమలు చేస్తుందని, పేద ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ద్వారానే న్యాయం జరుగతుందన్నారు.

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గెలుపే లక్ష్యంగా పని చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, కాంగ్రెస్ పట్టణ,అర్బన్ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, సాగరం వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శి కని కరపు రాకేష్, కాంగ్రెస్ నాయకులు తుమ్ మధు, పు ల్కం రాజు, తదితరులు పాల్గొన్నారు

# జాయింట్ మిలిటరీ ఎక్సర్‌సైజ్ "ఎక్సర్‌సైజ్ లామిటీ - 2024" కోసం సీషెల్స్‌కు బయలుదేరిన ఇండియన్ ఆర్మీ కంటెంజెంట్




న్యూఢిల్లీ, మార్చి 18:ఇండియన్ ఆర్మీ మరియు సీషెల్స్ డిఫెన్స్ ఫోర్సెస్ (ాఆఈ) మధ్య జాయింట్ మిలిటరీ ఎక్సర్‌సైజ్ "ఒంఓమిఎజఇ-2024" పదో ఎడిషన్‌లో పాల్గొనేందుకు ఇండియన్ ఆర్మీ కంటెంజెంట్ ఈరోజు సీషెల్స్‌కు బయలుదేరింది. జాయింట్ ఎక్సర్‌సైజ్ సీషెల్స్‌లో 18-27 మార్చి 2024 వరకు నిర్వహించబడుతుంది.

క్రియోల్ భాషలో 'ఒంఓమిఎజఇ' అంటే 'స్నేహం' అనేది ద్వైవార్షిక శిక్షణా కార్యక్రమం మరియు 2001 నుండి సీషెల్స్‌లో నిర్వహించబడుతోంది. భారతీయ ఉాఖీఐఊం రైఫిల్స్ నుండి ఒక్కొక్కరు 45 మంది సిబ్బంది ఆర్మీ మరియు సీషెల్స్ డిఫెన్స్ ఫోర్సెస్ (ాఆఈ) ఈ వ్యాయామంలో పాల్గొంటాయి.

శాంతి నిర్వహణ కార్యకలాపాలపై ఐక్యరాజ్యసమితి చార్టర్ యొక్క ఎఎఎ అధ్యాయం క్రింద సెమీ-అర్బన్ వాతావరణంలో ఉప-సంప్రదాయ కార్యకలాపాలలో పరస్పర చర్యను మెరుగుపరచడం వ్యాయామం యొక్క లక్ష్యం. ఈ వ్యాయామం శాంతి భద్రతల కార్యకలాపాల సమయంలో ఇరుపక్షాల మధ్య సహకారం మరియు పరస్పర చర్యను మెరుగుపరుస్తుంది. ఈ వ్యాయామం రెండు సైన్యాల మధ్య నైపుణ్యాలు, అనుభవాలు మరియు మంచి అభ్యాసాలను ఇచ్చిపుచ్చుకోవడంతో పాటు ద్వైపాక్షిక సైనిక సంబంధాలను కూడా పెంపొందిస్తుంది మరియు ప్రోత్సహిస్తుంది.

సెమీ-అర్బన్ వాతావరణంలో ఎదురయ్యే సంభావ్య బెదిరింపులను తటస్థీకరించడం కోసం, కొత్త తరం పరికరాలు మరియు సాంకేతికతను దోపిడీ చేయడం మరియు ప్రదర్శించడం కోసం ఇరుపక్షాలు సంయుక్తంగా శిక్షణ, ప్రణాళిక మరియు వ్యూహాత్మక కసరత్తుల శ్రేణిని అమలు చేస్తాయి. 10 రోజుల పాటు జరిగే ఉమ్మడి వ్యాయామంలో ఫీల్డ్ ట్రైనింగ్ వ్యాయామం, పోరాట చర్చలు, ఉపన్యాసాలు ౘ ప్రదర్శనలు ఉంటాయి, ఇది రెండు రోజుల ధ్రువీకరణ వ్యాయామంతో ముగుస్తుంది.

ఈ వ్యాయామం పరస్పర అవగాహనను పెంపొందించడంలో మరియు ఉభయ సైన్యాల దళాల మధ్య భాగస్వామ్యాన్ని పెంపొందించడంలో గొప్పగా దోహదపడుతుంది. ఈ వ్యాయామం సహకార భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తుంది మరియు రెండు వైపుల మధ్య ఉత్తమ అభ్యాసాలను పంచుకోవడంలో సహాయపడుతుంది.

# ప్రత్యేక సంజ్ఞలో, రక్షా మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ సైనిక శిక్షణ సమయంలో వైద్య కారణాలతో చెల్లుబాటు

న్యూఢిల్లీ, మార్చి 18:రక్షా మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ శిక్షణకు కారణమైన/తీవ్రమైన కారణాల వల్ల వైద్యపరమైన కారణాలతో సైనిక శిక్షణ నుండి చెల్లుబాటు కాని క్యాడెట్‌లకు పునరావాస సౌకర్యాలను పొడిగించే ప్రతిపాదనను ఆమోదించారు. సాయుధ దళాలలో అధికారులుగా చేరాలనే ఉద్దేశ్యంతో చిన్న వయస్సులోనే మిలటరీ అకాడమీలలో చేరిన క్యాడెట్‌లు యూనిఫాంలో దేశానికి సేవ చేయాలనే నిబద్ధతను ప్రదర్శిస్తున్నందున ఈ నిర్ణయం తీసుకోబడింది, కానీ చెల్లుబాటు కాకుండా పోవడం దురదృష్టకరం. దశాబ్దాలుగా, క్యాడెట్లు/వారి తల్లిదండ్రులు ఇటువంటి పునరావాస అవకాశాలను డిమాండ్ చేస్తున్నారు.

ప్రతి సంవత్సరం, మిలటరీ అకాడమీలలోని యువ క్యాడెట్‌లు సాయుధ దళాలలో అధికారులుగా నియమించబడాలనే ప్రధాన లక్ష్యంతో అకడమిక్ మరియు సైనిక శిక్షణ పొందుతారు. ప్రస్తుతం ఉన్న నిబంధనల ప్రకారం, అటువంటి క్యాడెట్‌ను కమిషన్ చేసిన తర్వాత మాత్రమే అధికారిగా పరిగణిస్తారు. సైనిక శిక్షణ యొక్క కఠినత కారణంగా, కొన్ని క్యాడెట్‌లు (సంవత్సరానికి 10-20 మంది) వైద్యపరమైన కారణాల వల్ల లేదా సైనిక శిక్షణ ద్వారా తీవ్రతరం చేయబడిన కారణాల వల్ల చెల్లుబాటు కాని సందర్భాలు సంభవిస్తాయి.

# వాహనాల తనిఖీ.. రూ.5.73కోట్ల విలువైన బంగారం పట్టివేత

నల్గొండ, మార్చి 18:పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. దీంతో ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు నగదు, మద్యం, ఇతర వస్తువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం నిఘా పెడుతూ ముమ్మర తనిఖీలు చేపడుతున్నారు. ఈ సందర్భంగా నల్గొండ జిల్లా మిర్యాలగూడ వద్ద పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టగా.. తనిఖీల్లో రూ.5.73 కోట్ల విలువైన బంగారాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ చందన దీప్తి వెల్లడించారు.

సోమవారం ఉదయం 11.30 గంటల సమయంలో మిర్యాలగూడ టౌన్ నుంచి కోదాడ వైపు వెళ్తున్న బొలెరో వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా.. వాహనంలో రూ.5.73కోట్ల బంగారాన్ని గుర్తించినట్టు తెలిపారు. బంగారం, వ్యాన్‌తో పాటు ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు ఎస్పీ వివరించారు.

# ప్రస్తుతం ఉన్న పౌరుల హక్కులను ఉల్లంఘించకుండా హింసకు గురైన మైనారిటీలకు ఉపశమనం కల్పించడం అంం లక్ష్యం - ఉపరాష్ట్రపతి

న్యూఢిల్లీ, మార్చి 18:భారతదేశ వైస్ ప్రెసిడెంట్, శ్రీ జగదీప్ ధన్‌ఖర్ ఈ రోజు భారతదేశం యొక్క పాత్రను 'బహుళత్వం యొక్క గర్వించదగిన ఛాంపియన్'గా హైలైట్ చేసారు, సర్వ్ ధర్మ్ సమభవ్ సూత్రం దాని నాగరికత తత్వానికి గుండెకాయ.

పౌరసత్వ సవరణ చట్టం (అంం) "ప్రస్తుత పౌరుల హక్కులను ఉల్లంఘించకుండా హింసకు గురైన మైనారిటీలకు ఉపశమనం కలిగించడమే లక్ష్యంగా ఉంది" అని ఉపరాష్ట్రపతి అన్నారు, "హింసించబడిన వారిపై మానవ హక్కుల దృక్పథం నుండి ఉపశమనం కలిగించే ప్రభావాన్ని కొందరు గుర్తించలేకపోవడం దురదృష్టకరం. పొరుగున ఉన్న మైనారిటీలు."

ఈరోజు హైదరాబాద్‌లోని కన్హా శాంతి వనంలో జరిగిన గ్లోబల్ స్పిరిచ్యువాలిటీ మహోత్సవ్ వేడుకలో ఉపరాష్ట్రపతి ప్రసంగిస్తూ, భారతదేశం ఒక స్పష్టమైన ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రం అని, ఆధ్యాత్మికత పట్ల లోతైన నిబద్ధతతో ప్రేరణ పొందిన ప్రపంచ ప్రసంగాన్ని నిర్వచించిందని ఉపరాష్ట్రపతి నొక్కి చెప్పారు. ఆధ్యాత్మిక ఎదుగుదలకు ఇది సహజమైన ప్రదేశం, ఇక్కడ ఒకరు ఉత్కృష్టత, నైపుణ్యం మరియు నిజాయితీని కనుగొనవచ్చు, అతను చెప్పాడు .భారతదేశం యొక్క నిర్మాణంలో ఆధ్యాత్మికత లోతుగా పాతుకుపోయిందని ఉపరాష్ట్రపతి అన్నారు, "మన మతం, నీతి, తత్వశాస్త్రం, సాహిత్యం, కళ, వాస్తుశిల్పం, నృత్యం, సంగీతం మరియు మన రాజకీయాలు మరియు సామాజిక-ఆర్థిక క్రమం కూడా నిరంతరం ప్రభావితమయ్యాయి మరియు ఆధ్యాత్మికత యొక్క స్ఫూర్తిదాయక శక్తి ద్వారా రూపొందించబడింది."భారతదేశ ఆధ్యాత్మిక జ్ఞానాన్ని ప్రపంచానికి పరిచయం చేయడంలో స్వామి వివేకానంద యొక్క "ముఖ్యమైన పాత్ర''పై దృష్టిని ఆకర్షించిన ఉపరాష్ట్రపతి, మతాల పార్లమెంటులో 1893 నాటి చారిత్రాత్మక చికాగో ప్రసంగాన్ని ప్రస్తావించారు. "సామరస్యం మరియు శాంతి కోసం స్వామి వివేకానంద చేసిన విజ్ఞప్తి, భిన్నాభిప్రాయాలు కాదు" అని ఉపరాష్ట్రపతి నొక్కి చెప్పారు.

భారతదేశ ఆధ్యాత్మిక వారసత్వం యొక్క కాలాతీత జ్ఞానం సాంకేతిక పురోగమనాలు మరియు భౌతిక ప్రయోజనాలను ఎదుర్కొంటున్న ప్రపంచంలో మానవాళికి మార్గదర్శక కాంతిగా పనిచేస్తుందని పేర్కొంటూ, శ్రీ ధంఖర్ మహాత్మా గాంధీని ఉటంకిస్తూ, "భూమి ప్రతి ఒక్కరి అవసరాలకు సరిపోతుంది, కానీ ప్రతి ఒక్కరి దురాశకు కాదు." "ఈ మానవ దురాశకు ఆధ్యాత్మికత ప్రభావవంతమైన విరుగుడు," అని అతను నొక్కి చెప్పాడు.

''పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, అణచివేత, అసహనం మరియు అన్యాయంతో బాధపడుతున్న ప్రపంచంలో ఆశ మరియు జ్ఞానోదయం" గా భారత్ యొక్క స్థానాన్ని నొక్కిచెప్పిన ఉపరాష్ట్రపతి, వైవిధ్యం మరియు సహనం యొక్క విలువలను అందరూ సమర్థించాలని పిలుపునిచ్చారు.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.
'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.